
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు/ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు..
Rs.500/- 6x9 cms
కోర్టు నోటీసులు /పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు..
Rs.600/- 4x10 cms
మొదలగు ప్రకటనల కోసం
ఈ 886022523, 9000621111, 9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 7 సంచిక 210 | హైదరాబాద్, అక్టోబరు 11 బుధవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్

- డిసెంబరు 3న మోదీ నాయకత్వం లో భాజపా జెండా ఎగురుతుంది.
- గిరిజన వర్సిటీకి కేసీఆర్ సర్కారు జాగా చూపించలేదు.
- కారు స్టీరింగ్ ఒవైసీ దగ్గర ఉంటుంది,
- కేసీఆర్.. రైతులను, దళితులను, గిరిజనులను పట్టించుకోలేదు.
- కాంగ్రెస్ పేదల కోసం ఏమి చేయలేదు. ఎన్నికలప్పుడు కొత్త బట్టలు వేసుకుని వస్తారు
- భాజపా జనగర్జన సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా



మంచిర్యాల బ్యూరో ( ఆదిలాబాద్ ) అక్టోబర్ 10, ప్రజాపాలన: తెలంగాణలో భాజపా రాజ్యం తీసుకు రావాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఆదిలాబాద్‌లో మంగళవారం నిర్వహించిన భాజపా జనగర్జన సభలో ఆయన పాల్గొన్నారు. కుమురం భీంను స్మరించుకుంటూ ప్రసంగం ప్రారంభించిన అమిత్ షా.. హెూపవిత్ర భూమి ఆదిలాబాద్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. "మోదీ నేతృత్వంలో తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పడుతుందని, డిసెంబరు 3న హైదరాబాద్‌లో భాజపా జెండా ఎగరాలని అన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన సమయం ఆసన్నమైందన్న అమిత్ షా కేసీఆర్ వైఖరి కారణంగా గిరిజన వర్సిటీ ఏర్పాటు ఆలస్యమైందని పేర్కొన్నారు. గిరిజన వర్సిటీకి కేసీఆర్ సర్కారు జాగా చూపించలేదని అందుకే ఆలస్యమైందని అన్నారు. మోదీ.. కృష్ణా ట్రైబ్యునల్ నిబంధనలు మార్చి తెలంగాణకు నీటి ఇబ్బంది లేకుండా చేశారని, ఐతే పదేళ్లుగా కేసీఆర్ తెలంగాణ పేదల సమస్యలు తీర్చలేదని విమర్శించారు. కేసీఆర్.. రైతులను, దళితులను, గిరిజనులను పట్టించుకోలేదని అన్నారు. మోదీ ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందని " అని అమిత్ షా గుర్తు చేశారు.

(మిగతా 2లో..)

## అబద్దాల అమిత్‌షా పార్టీకి గుణపాఠం తప్పదు: కేటీఆర్



హైదరాబాద్: మోదీ, అమిత్ షా ఎన్ని అబద్ధాలాడినా.. బీజేపీకి తిరస్కారం తప్పదని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. ఆదిలాబాద్ పర్యటనలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై ఆయన ధ్వజమెత్తారు. అబద్దాల అమిత్‌షా పార్టీకి రాష్ట్రంలో గుణపాఠం తప్పదన్నారు. అమిత్‌షా ప్రసంగమంతా అబద్ధాలేనని.. తెలంగాణ ఎన్నికల్లో మళ్లీ బీజేపీకి 110 స్థానాల్లో డిపాజిట్ గల్లంతు ఖాయమన్నారు. పరివార్ వాద్ అంటూ అమిత్‌షా మాట్లాడితే ప్రజలు పరిహాసం చేస్తున్నారన్న కేటీఆర్.. ఏ క్రికెట్ కప్ సాధించారని జైషా బీసీసీఐ పదవిలో ఉన్నారని నిలదీశారు.అమిత్‌షా కుమారుడు క్రికెట్ ఎప్పుడు ఆడారో స్పష్టం చేయాలన్నారు. పదేళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఒక్క విద్యా సంస్థ ఇవ్వలేదన్నారు. తెలంగాణలో మత రాజకీయాలు చెల్లవని, రైతుల ఆత్మల్లో తెలంగాణ అగ్రస్థానమన్న అమిత్‌షా వ్యాఖ్యలు అసత్యమన్నారు. రైతు సంక్షేమం దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను పునరుద్ధరిస్తామని.. ఐదేళ్ల కిందట ఆదిలాబాద్ సభలో అమిత్‌షా ఇచ్చిన హామీ ఏమైంది ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తా లేని ప్రభుత్వమని.. బీజేపీ కేంద్రంలో ఉండడం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు.

(మిగతా 2లో..)


## అమిత్‌షాకు నిరసన సెగ..

### కాన్వాయ్‌ని అడ్డుకున్న ఆందోళనకారులు




ఆదిలాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో కేంద్ర మంత్రి అమిత్ షాకు నిరసన సెగ తగిలింది. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జనగర్జన సభకు వచ్చిన ఆయన కాన్వాయ్‌ను కొంతమంది ఆందోళనకారులు అడ్డుకున్నారు. ఆదిలాబాద్ సీసీఐ సాధన కమిటీ సభ్యులు ప్లకార్డులతో తరలివచ్చి, కాన్వాయ్‌ని అడ్డుకోబోయారు. అమిత్ షా డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీసీఐ పునరుద్ధరణ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, సీసీఐ సాధన కమిటీ సభ్యులకు మధ్య కాసేపు తోపులాట జరిగింది. అనంతరం ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## గాజాలో 200 మిలిటెంట్ స్థావరాలపై దాడిచేసిన ఇజ్రాయెల్ సైన్యం



పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరవుతోంది. దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాలూ దద్దరిల్లుతున్నాయి. తమ దేశంపై హమాస్ చేపట్టిన దాడులను ఇజ్రాయెల్ ధీటుగా ఎదుర్కొంటోంది. ఇందులో భాగంగా మిలిటెంట్ల పాలనలో ఉన్న గాజాపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో రాత్రికి రాత్రే గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తాజాగా ప్రకటించింది.'గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై నిన్న రాత్రి దాడులు చేశాం. మిలిటెంట్లు ఆయుధాలు దాచిన ఓ ప్రార్థనా మందిరం, ఒక అపార్ట్‌మెంట్ భవనాన్ని కూడా కూల్చేశాం. పలు సైనిక లక్ష్యాలను కూడా ధ్వంసం చేశాం' అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. మరోవైపు పాలస్తీనా వాసులు గాజాను తక్షణమే ఖాళీ చేసి అక్కడి నుంచి వీలైనంత త్వరగా వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం సూచించింది.

## జనగామ లొల్లి ముగిసింది..

### కేటీఆర్ సమక్షంలో చేతులుకలిపిన ముత్తిరెడ్డి, పల్లా!



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీలో జనగామ పంచాయితీ కొలిక్కి వచ్చింది. మంత్రి కేటీఆర్ సారథ్యంలో అక్కడి నేతలు ఒక్కటయ్యారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, బీఆర్?ఎస్? ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్?రెడ్డి చేతులు కలిపారు. కాగా, అసంతృప్తి నేతలకు బాధ్యతలు, ఎన్నికల పనులను అధిష్టానం అప్పగించింది. దీంతో జనగామ బీఆర్?ఎస్? టికెట్? పల్లా రాజేశ్వరరెడ్డికి ఖాయం చేయగా.. ఆయన గెలుపుకోసం పూర్తిగా సపోర్టు చేస్తానని ముత్తిరెడ్డి అన్నారు. దీంతో జనగామ టికెట్? విషయంలో ఉన్న సందిగ్ధం తొలిగిపోయింది.

## తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ అధిష్టానం..

### ఏఐసీసీ యాక్షన్ ప్లాన్..?!



హైదరాబాద్: తెలంగాలో అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం తన వ్యూహాలకు పదును పెట్టిందా? ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆ పార్టీ అగ్రనేతలు తెలంగాణాలోనే మకాం వేయనున్నారా? 5 రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో సైతం కాంగ్రెస్‌కి సానుకూలంగా ఉండడంతో ఏఐసీసీ యాక్షన్ ప్లాన్ ఏంటి? ప్రత్యేక కథనం మీకోసం..ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తుంది. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే.. మరోవైపు పార్టీ బలోపేతానికి చేరికలపైనా ఫోకస్ పెట్టింది. అయితే ప్రజల్లోకి మరింత దూసుకెళ్లడానికి తెలంగాణలోనే అగ్రనేతలు మకాం వేసేలా వరుస పర్యటనలకు సిద్ధమవుతుంది కాంగ్రెస్. భారీ బహిరంగ సభలను నిర్వహించడంతో పాటు.. ప్రకటించిన 6 గ్యారెంటీలను తెలంగాణలో డోర్ టూ డోర్ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికే గత నెలలో సిడబ్ల్యూసీ సమావేశాలు, తుక్కుగూడ భారీ బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ తమ సత్తా ఏంటో ఇతర పార్టీలకు చూపించింది. అగ్రనేతలైన సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ లతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలు,

(మిగతా 2లో..)

## ఎన్నికల సమయాల్లో.. ఫేక్ సర్వేలు, గూగుల్ ప్రచారాలు కాంగ్రెస్ పార్టీకి అలవాటు : మంత్రి హరీశ్‌రావు



ఈ నెల 15న ఉస్నాబాద్‌లో నిర్వహిస్తున్న సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న హరీష్‌రావు.

సిద్దిపేట : ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఫేక్ సర్వేలు, గూగుల్ ప్రచారాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కనీసం టికెట్లు ఇచ్చుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని మంత్రి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 15వ తేదీన హుస్నాబాద్‌లో నిర్వహించనున్న సభా ఏర్పాట్లను మంత్రి హరీశ్‌రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే సతీశ్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తొలి ఎన్నికల సభ హుస్నాబాద్‌లో నిర్వహించడం అంటే.. ఇక్కడి ప్రజల మీద ఉన్న ప్రేమ, నమ్మకం అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో మొదటి సభ ఇక్కడే నిర్వహించారు. అదే విధంగా ఈసారి కూడా హుస్నాబాద్ నుంచి ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే లక్ష్మీకటాక్ష నియోజకవర్గం. మంచి జరగుతుంది అని ఇక్కడ నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. పండుగ వాతావరణంలో కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే మాటలు, డబ్బు మూటలు, కర్ఫ్యూలకు, మతకల్లోలాకు చిరునామా అని ధ్వజమెత్తారు. ముఠా రాజకీయాలతో ఢిల్లీలో కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ టికెట్లు ప్రకటించి 50 రోజులైనా ఇప్పటికీ టికెట్లు ప్రకటించుకోలేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. 8 టీఎంసీలతో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామని తెలిపారు. నీళ్లు వస్తే ప్రతి ఒక్కరు సంతోషం పడ్డారు.

## ఆసియన్ గేమ్స్ కంటింజెంట్‌ను అభినందించిన మోదీ




న్యూఢిల్లీ: దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పడించిన ఆసియన్ గేమ్స్ కంటింజెంట్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని శ్లాఘించారు. మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అభినందించారు. "ఆసియా క్రీడల్లో మన నారీ శక్తి చూపించిన ప్రతిభను చూసి ఎంతో గర్విస్తున్నాను. మీరు సాధించిన విజయాలు ఈదేశంలోని ఆడబిడ్డలను ప్రతిభను చాటుతోంది. ఇండియన్ టీమ్ చూపించిన ప్రతిభాపాటవాలతో దేశంలో పండుగ వాతావరణం నెలకొంది" అని మోదీ అన్నారు. క్రీడాకారుల బృందం చరిత్ర సృష్టించిందని, అథ్లెట్లందరికీ 140 కోట్ల భారతీయుల తరఫున స్వాగతం పలుకుతున్నానని చెప్పారు. క్రీడాకారుల కఠోర శ్రమ, సాధించిన విజయాలతో దేశంలో పండుగ వాతావరణం ఏర్పడిందని అన్నారు. మన దేశంలో ప్రతిభకు కొరత లేదని, కానీ కొన్ని ప్రతికూలతల కారణంగా క్రీడాకారుల ప్రతిభను మెడల్స్‌గా మార్చుకోలేకపోయామని అన్నారు. ఆసియా క్రీడల్లో భారత టీమ్ 100కు పైగా మెడల్స్ సాధించుకుంది. 28 స్వర్ణ, 38 రజిత, 41 కాంస్య పతకాలు సాధించింది. స్క్వాష్‌లో రెండు స్వర్ణ పతాకలతో సహా ఐదు మెడల్స్ సాధించింది. బ్యాడ్మింటన్‌లో మెన్స్ డబుల్స్‌తో స్వర్ణ పతకంతో సహా మూడు మెడల్స్ సాధించింది.

## దసరా పండుగ వేళ.. టీఎస్ ఆర్టీసీ బంపరాఫర్..

### ఈసారి పురుషులకు కూడా..!




హైదరాబాద్ : ప్రయాణికులను ఆకర్షించేందుకు టీఎస్ ఆర్టీసీ ఎప్పటికప్పుడు వినూత్న ఆఫర్లతో ముందుకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దసరా పండుగ వేళ మరో బంపరాఫర్‌తో టీఎస్ ఆర్టీసీ ముందుకొచ్చింది. రాఖీ పండుగకు లక్కీ డ్రా నిర్వహించి, ప్రయాణికులకు బహుమతులు అందజేసిన మాదిరిగానే.. దసరాకు కూడా ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. రాఖీ పండుగకు కేవలం మహిళలకు మాత్రమే అవకాశం కల్పించిన ఆర్టీసీ యాజమాన్యం, ఇప్పుడు పురుషులకు కూడా అవకాశం కల్పించింది.దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు రూ. 11 లక్షల నగదు బహుమతులు అందజేయాలని నిర్ణయించింది. ఇందుకు చేయాల్సిందల్లా ఒక్కటే.. అదేంటంటే.. ప్రయాణం పూర్తయ్యాక టికెట్ వెనుకాల మీ పూర్తి పేరు, ఫోన్ నంబర్

(మిగతా 2లో..)

## తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ అధిష్ఠానం..

(మొదటి పేజీ తరువాయి)

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు 3రోజుల పాటు రాష్ట్రంలోనే పర్యటించారు ఆ సమమయంలో పార్టీకి కొత్త జోష్ వచ్చింది.తాజాగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవడంతో.. మరోసారి అగ్రనేతలు పర్యటించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తుంది కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం. ఈ నెల రెండవ వారం తర్వాత రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించనున్నారు. దాదాపు మూడు రోజులపాటు రాష్ట్రంలోనే రాహుల్ గాంధీ ఉండనున్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ బహిరంగ సభలు పెట్టి పార్టీ బలోపేతంపై దృష్టి సారించిన కాంగ్రెస్.. తాజాగా ఉత్తర తెలంగాణ జిల్లాలపై మరింత ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలో రాహుల్ గాంధీతో భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నారు. ఈ మూడు రోజుల్లో ఎన్నికల వ్యూహాలపై కాంగ్రెస్ నేతలతో సమావేశాలు, భారీ బహిరంగ సభలు, ఎన్నికల ర్యాలీలు ఉండే విధంగా పీసీసీ కార్యాచరణ రూపొందిస్తుంది. తెలంగాణలో ఇప్పటికే కాంగ్రెస్ వేవ్ స్టార్ట్ అయిందని, దీనికి తోడు రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటిస్తే వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తామని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

**కాంగ్రెస్ పేదల కోసం చేసిందేమీ లేదు..**

"ప్రతి పేద మహిళకు మోదీ వంటగ్యాస్ సిలిండర్ ఇచ్చారు. రైతుల ఖాతాల్లో ఏటా రూ.6వేలు జమ చేస్తున్నాం. ఒడిశాలో పుట్టిన నిరుపేద గిరిజన మహిళను మోదీ.. రాష్ట్రపతిని చేశారు. కాంగ్రెస్ పేదల గురించి మాట్లాడుతుంది కానీ.. పేదల కోసం ఏమీ చేయదని అమిత్ షా విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం చేసిందేమీ లేదని, ఐతే ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్లు కొత్త బట్టలు వేసుకుని వస్తారని ఎద్దేవా చేశారు. 9ఏళ్లుగా మోదీ సర్కారుపై ఎలాంటి అవినీతి ఆరోపణలు రాలేదన్న ఆయన కేసీఆర్ గిరిజనుల కోసం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేదని విమర్శించారు. ఆదివాసీలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామన్నారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. దళితులు, గిరిజనుల కోసం మోదీ తొమ్మిదేళ్లుగా ఎన్నో కార్యక్రమాలుచేపట్టారని, కేసీఆర్ మాత్రం పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తున్నారని అమిత్ షా విమర్శించారు.

**కారు స్టీరింగ్ ఒవైసీ దగ్గర ఉంటుంది**

"అయోధ్యలో రామమందిరం కట్టాలా? వద్దా? చెప్పండి? అడ్డంకులను అధిగమించి మోదీ సర్కారు రామమందిరం నిర్మిస్తోంది. ఆర్టికల్ 370 ఎత్తివేసి కశ్మీర్‌కు విముక్తి కల్పించింది. సర్జికల్ స్ట్రయిక్స్ నిర్వహించి శత్రువులను తరిమికొట్టింది. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ చేశానని కేసీఆర్ చెబుతుంటారు.. రైతుల ఆత్మహత్యల విషయంలో, అవినీతి విషయంలో తెలంగాణను నెంబర్‌వన్ అయ్యిందని అమిత్ షా అన్నారు. కేసీఆర్ ఎన్నికల గుర్తు కారు.. కానీ, ఆ కారు స్టీరింగ్ మాత్రం ఒవైసీ హొదగ్గర ఉంటుంది అని చురకలు అంటించారు. ఎంఐఎం దగ్గర స్టీరింగ్ ఉన్న భారాస సర్కారు అవసరమా?. అంటూ ప్రశ్నించారు. మోదీ సర్కారు ఉచితంగా టీకాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కరోనా నుంచి కాపాడిందని గుర్తుచేశారు. కొందరికి మాత్రమే ఇచ్చి దళితబంధు గురించి కేసిఆర్ గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. చంద్రశేఖర్‌రావూజీ.. దళితులకు మూడెకరాల భూమి హామీ ఏమైంది అని ప్రశ్నించారు. ఆధునిక రజాకార్‌ల నుంచి తెలంగాణను భాజపా మాత్రమే కాపాడుతుందని అమిత్ షా అన్నారు.

**కేసీఆర్ నా గురువు : బండి సంజయ్**

అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణలో వచ్చేది మోదీ రాజ్యమేనని .. ఎవరూ ఆపలేరని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. హొ"నిజాం మెడలు వంచి హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కింది. అమిత్ షా ఆధునిక సర్దార్ వల్లభాయ్ పటేల్. కేసీఆర్ నా గురువు.. ఆయన వద్దే భాష నేర్చుకున్నా. రాష్ట్రం బాగుపడాలంటే పేదల రాజ్యం రావాలి. ధర్మానికి అడ్డా.. ఆదిలాబాద్ గడ్డ" అని బండి సంజయ్ అన్నారు.

# టాప్ గేర్ లోకి గులాబీ




హైదరాబాద్, అక్టోబరు 10, :తెలంగాణలో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ వచ్చే అసెంబ్లీ ఎన్నికలకోసం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. కొట్లాడి తెలంగాణ తెచ్చిన పార్టీగా.. సొంత ఇమేజ్‌ని కాపాడుకుంటూ హ్యాట్రిక్ విక్టరీ కొట్టాలన్న టార్గెట్‌తో గులాబీపార్టీ దూసుకెళ్తోంది. ప్రతిపక్షాలకంటే చాలాముందే ఏకకాలంలో అభ్యర్థులను ప్రకటించి సవాల్ విసిరింది బీఆర్‌ఎస్. సిట్టింగ్‌లలో కొందరిపై వ్యతిరేకత ఉన్నా.. ముఖ్యమంత్రి కేసీఆర్ చరిష్మాకు తోడు ప్రభుత్వ పథకాలతో ప్రజల మళ్లీ తమకే పట్టం కడతారన్న నమ్మకంతో ఆ పార్టీ ఉంది. విపక్షాలు బలం పుంజుకున్నచోట తనదైన వ్యూహంతో బీఆర్ఎస్ ముందుకెళ్తోంది. నిజామాబాద్ జిల్లా కామారెడ్డినుంచి పోటీకి కేసీఆర్ నిర్ణయించుకోవడం ఆ వ్యూహంలో భాగమే. 2019 ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు కవిత. కేసీఆర్ కామారెడ్డిని ఎంచుకోవడానికి ఇది కూడా ఓ కారణం. తాను పోటీచేస్తే ఆ ప్రభావం కేవలం జిల్లావ్యాప్తంగా ఉంటుందని, చుట్టుపక్కల జిల్లాలపైనా దాని ఎఫెక్ట్ ఉంటుందన్నది బీఆర్‌ఎస్ అధినేత అంచనా. అందుకే మొదట్నించీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు తమకు కంచుకోటలా ఉన్న ఉత్తర తెలంగాణపై ఫోకస్ పెంచారు.అధినేతకు తోడుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీష్‌రావు పర్యటనలతో పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఇక అధినేత కూడా రంగంలోకి దిగుతున్నారు. సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది బీఆర్‌ఎస్. తాము అధికారంలోకి రాకముందు వచ్చిన తర్వాత వచ్చిన మార్పుని ప్రజలు గమనించారంటోంది. అధికారంలోకి రావాలని తాపత్రయపడుతున్న కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు ఏం చేశాయని బీఆర్‌ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. బీజేపీ అగ్రనేతలు రంగంలోకి దిగడం, కాంగ్రెస్ హామీలతో బీఆర్ఎస్ కూడా మరిన్ని ప్రజాకర్షక హామీలు, పథకాలకు సిద్ధమవుతోంది. తన మేనిఫెస్టోతో విపక్షాల ఎత్తులను చిత్తు చేయాలనుకుంటోంది. రెండుసార్లు అధికారంలో ఉండటంతో సహజంగా ఉండే ప్రజా వ్యతిరేకతతో నష్టం జరగకుండా చూసుకునే వ్యూహంతో ఆ పార్టీ ఉంది. ఎంఐఎం మద్దతుతో మైనారిటీ ఓటుబ్యాంక్ చేజారకుండా జాగ్రత్తపడే ప్రయత్నాల్లో ఉంది. కాంగ్రెస్, బీజేపీ రెంటినీ టార్గెట్ చేసుకుంటూ ప్రచారంలో స్పీడ్ పెంచారు బీఆర్ఎస్ అగ్రనేతలు.ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడంతో.. సీఎం కేసీఆరే ఇక రంగంలోకి దిగనున్నారు. వరుస బహిరంగ సభలు.. ఎమ్మెల్యే అభ్యర్థులతో భేటీ.. వ్యూహాలకు ప్రతివ్యూహాలను రచిస్తూ.. విపక్ష పార్టీలకు సవాల్ విసరనున్నారు. ఇప్పటికే.. సీఎం కేసీఆర్ పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ సైతం విడుదలయ్యింది. దీంతో బీఆర్ఎస్ నేతలు ఆ సభలను విజయవంతం చేసేందుకు రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళుతున్నారు.

సర్వేల్లో కాంగ్రెస్ ఎడ్జ్

తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఇప్పటి వరకూ ఫలితాల్ని పొందలేకపోయిన కాంగ్రెస్ పార్టీకి ఈ సారి ఒపీనియన్ పోల్స్ లో మంచి సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ.. బీఆర్‌ఎస్ కన్నా ముందు ఉందని చెబుతున్నాయి. క్లియర్ కట్ మెజార్టీ సాధించకపోయినా కాంగ్రెస్ పార్టీకే అడ్వేంటేజ్ ఉంది. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ మధ్య కనీసం ఐదు సీట్ల గ్యాప్ ఉంటుందని ఒపీనియన్ పోల్ చెబుతోంది. అయితే ఓఏట్లు పోలరైజ్ అయితే.. ఎన్నికలు దగ్గర పడేకొద్దీ గ్యాస్ పెరిగే అవకాశం ఉంటుంది. అయితే బీఆర్‌ఎస్ పార్టీ ఇంత దూకుడుగా ఉన్నా వెనుకబడిందన్న విశ్లేషణలు వస్తున్నాయి. తెలంగాణ ఏర్పాటు నుంచి ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. పదేళ్లుగా ఉన్న పాలన వల్ల ప్రజల్లో అధికార వ్యతిరేకత అనేది సహజంగానే పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ అధికార వ్యతిరేకత తగ్గించడానికి బీఆర్‌ఎస్ ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తోంది. దళిత బంధు, బీసీ బంధు సహా అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. త్వరలో మైండ్ బ్లాంక్ అయ్యే పథకాలతో మేనిఫెస్టో ప్రకటిస్తామని చెబుతున్నారు. అయితే అధికారంలో ఉన్న పార్టీ.. ఇలాంటి పథకాలు ప్రకటిస్తే... ఇప్పటి వరకూ ఎందుకు అమలు చేయలేదన్న ప్రశ్న వస్తుంది. అది బీఆర్‌ఎస్ పార్టీకి ఇ?బబందికరంగా మారింది. యాంటీ ఇన్‌కంబెన్సీని అధిగమించడం కత్తి మీద సవాల్ గా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్క చాన్స్ అనే నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు కొంత కాలంగా చేస్తున్నారు. అదే సమయంలో ఆరు గ్యారంటీ హామీల్ని ప్రకటించి జోరు మీద ఉన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటి నుండి .. ఆ పార్టీ పూర్తి స్థాయిలో జోష్ చూపిస్తోంది. రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకు వెళ్తున్నారు. సీనియర్లు తమ మార్క్ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని చూపించడం మానేశారు. గెలుస్తుందన్న నమ్మకం ఏర్పడటంతో గెలిచిన తర్వాత పదవుల కోసం కొట్లాట పెట్టకోవచ్చన్న ఆలోచనలో ఎక్కువ మంది ఉన్నారు. ఇది కూడా కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ అయింది. ఈ సారి గెలవకపోతే ఇంకెప్పుడూ గెలవలేమన్న అభిప్రాయంతో తాడేపేడో అన్నట్లుగాపోరాడుతున్నారు. గెలుపు గుర్రాలు అనుకున్న వారిని ఎవరినీ వదిలి పెట్టకుండా పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఆ పార్టీకి కలిసి వచ్చే అవకాశం ఉంది. అయితే ఒపీనియన్ పోల్స్ లో కాంగ్రెస్ కాస్త ముందు ఉన్నందున.. బీఆర్‌ఎస్ ఒత్తిడిలో ఉందని అనుకోవడానికి లేదు. కేసీఆర్ ఎలాంటి రాజకీయ పరిస్థితులనైనా ఇట్టే మార్చగలరు. అందుకే వ్చేచ నెలన్నర రోజుల్లో బీఆర్‌ఎస్ కార్యాచరణ ఎలా ఉండబోతోందన్నది కీలకం. కేసీఆర్ జిల్లాలను ప్రచారంలో భాగంగా చుట్టేసి.. తెలంగాణకు బీఆర్‌ఎస్సే శ్రీరామరక్ష అనిపించగలికితే.. సీన్ మారిపోతుంది. అందుకే ఒపీనియన్స్ పోల్స్ ను బట్టి.. రాజకీయ పార్టీలు ఎలాంటి సమర్థవంతమైన వ్యూహాలను అమలు చేస్తాయన్నదాన్ని బట్టే ఫలితాల ఉంటాయని అనుకోవచ్చు.

## అబద్దాల అమిత్‌షా పార్టీకి గుణపాఠం తప్పదు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీకి భూమి కేటాయించలేదు అనే పూర్తిగా అబద్ధమన్నారు. తెలంగాణకు కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ విద్యాలయం, కేజీబీవీ కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. బీజేపీని నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని, తెలంగాణ ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. అదానీ గురించి మాట్లాడమంటే ప్రధానికి ఎందుకు నోరు పెరగలదని.. మా స్టీరింగ్ బా చేతుల్లోనే ఉంది.. బీజేపీ సీర్టింగ్ అదానీ చేతుల్లో ఉందన్నారు. రైతు సంక్షేమంలో తెలంగాణ అగ్రస్థానంలోనే ఉందన్న కేటీఆర్.. ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకే అమిత్‌షా అబద్ధాలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు.

## దసరా పండుగ వేళ.. టీఎస్ ఆర్టీసీ బంపరాఫర్..

(మొదటి పేజీ తరువాయి)

రాసి బస్టాండ్లలో ఏర్పాటు చేసి డ్రాప్ బాక్సుల్లో వేయడమే అని యాజమాన్యం తెలిపింది. ప్రతి రీజియన్ నుంచి ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలను ఎంపిక చేసి.. మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి రూ.9900 చొప్పున బహుమతులను ఇవ్వనుంది. ఈ నెల 21 నుంచి 23 తేదీ వరకు, మళ్లీ 28 నుంచి 30 తేదీల మధ్య టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారందరూ ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఆయా తేదీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు ఈ లక్కీ డ్రాకు అర్హులే అని ప్రకటించారు. పూర్తి వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సూచించారు.

## వెంకటేశ్వరస్వామిని అర్చించి...నామినేషన్

హైదరాబాద్, అక్టోబరు10, :తెలంగాణ సీఎం కేసీఆర్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. వచ్చే ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్ సెగ్మెంట్‌తో పాటు కామారెడ్డి నుంచి పోటీ చేయాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. ఆ రెండు నియోజకవర్గాల నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీలోకి దిగేందుకు కేసీఆర్ నామినేషన్ వేసేందుకు మంచి ముహూర్తం ఖరారు చేసుకున్నారు. నవంబర్ 9న ఆ రెండు నియోజకవర్గాల నుంచి కేసీఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను సెంటిమెంట్ ఆలయంగా నమ్మే కోనాయపల్లి వెంకటేశ్వస్వారి ఆలయంలో పూజల అనంతరం కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు.ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఈ నెల 15 నుంచి కేసీఆర్ జిల్లాల పర్యటనలు చేయనున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. 15న హుస్నాబాద్, 16న జనగామ, భువనగిరిలో సభలు నిర్వహించనున్నారు. ఇక 17న సిద్దిపేట, సిరిసిల్ల.. 18న జడ్చర్ల, మేడ్చల్‌లో సభలు నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 15న తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలతో కేసీఆర్ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు బీఫారాలు అందించడంతో పాటు ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేయనున్నారు.15వ తేదీనే కేసీఆర్ బీఆర్‌ఎస్ మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీలకు పోటీగా ప్రజలను ఆకట్టుకునేలా బీఆర్‌ఎస్ పలు కీలక హామీలు ఇవ్వనుందని తెలుస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై కసరత్తు జరుగుతోంది. మహిళా ఓటర్లను ఆకట్టుకునేలా అద్భుతమైన పథకాలు ఉంటాయని ఇటీవల బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై మంత్రి హరీష్ రావు హింట్ ఇచ్చారు. మహిళలకు త్వరలోనే గుడ్ న్యూస్ అందుతుందని స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలను బట్టి చూస్తే బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో కీలక హామీలు ఉంటాయని స్పష్టమవుతుంది. మరోవైపు ఇప్పటినుంచే బీఆర్‌ఎస్ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. కేసీఆర్ వైరల్ ఫీవర్ వల్ల ప్రగతిభవన్‌కే పరిమితమవ్వగా.. మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.హరీష్, కేటీఆర్ వరుస సభలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గత 9 ఏళ్లల్లో కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్నారు. మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై విమర్శలు చేస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏమీ చేయలేదని బీజేపీపై కూడా ఆరోపణలు చేస్తున్నారు. సభలలో వారిద్దరు చేసే కామెంట్స్ ఎన్నికల వేడిని మరింత పెంచుతున్నాయి. ఇప్పుడు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రేపటి నుంచి పార్టీల మధ్య మాటల వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటు కాంగ్రెస్ కూడా ఈ నెల 15వ తేదీ నుంచి బస్సు యాత్రకు రెడీ అవుతుంది. 10వ తేదీన గాంధీ భవన్‌లో పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ భేటీలో బస్సు యాత్ర రూట్ మ్యాప్‌ను ఖరారు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర జరగనుండగా.. మూడు రోజుల పాటు ఇందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ పాల్గొననున్నారు. ఇక బీజేపీ కూడా 15వ తేదీ నుంచి బహిరంగ సభలకు సిద్ధమవుతోంది.

# మధిర మీదుగా ఆంధ్ర నుండి అక్రమ ఇసుక రవాణా

## రెండు లారీలను ఆపి అదుపులోకి తీసుకున్న టౌన్ పోలీసులు




మధిర (ప్రజాపాలన ప్రతినిధి):అడ్డు అదుపు లేకుండా రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను తరలించేందుకు మాఫియాగా మారిన కొందరు చేస్తున్న ఆగడాలకు ఎట్టకేలకు పోలీసులు కళ్లెం వేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ ప్రాంతంగా ఉన్న మధిర పోలీస్ సర్కిల్ మీదుగా ఈ లారీలు ఓవర్ లోడ్ తో పాటు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తూ లక్షలాది రూపాయలను సొమ్ముచేసుకుంటున్నారు కేవలం రాత్రివేళలో విరివిగా కొనసాగుతున్న ఈ వ్యవహారం లో పెద్ద ఎత్తున సెటిల్మెంట్ల లాబీయింగ్ ప్రమేయం కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఇదిలా ఉండగా సర్కిల్ పరిధిలో నిత్యం డేగ కళ్ళతో పహారా కాస్తున్న పోలీసుల కళ్లు గప్పి పెద్ద ఎత్తున మధిర ప్రాంతంలోని నదుల నదులైన వైరా కట్టలేరు మున్నేరుల నుండి ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు ఇసుకను తరలిస్తూ స్థానికంగా ఉన్న ఒక ముఠా అధికారులతో ప్రజాప్రతినిధులతో సమన్వయం ఏర్పరచుకొని కానులను మంత్లీలుగా చెల్లిస్తూ నిశీధి వేళల్లో యదేచ్ఛగా ఈ దందాను కొనసాగిస్తున్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు మీదుగా జరుగుతున్న అక్రమ రవాణా ఓవైపు, స్థానిక ముఠాలు చేస్తున్న అక్రమ రవాణా మరోవైపు రాత్రి వేళల్లో ప్రజలకు కునుకు లేకుండా చేస్తుండగా, ప్రభుత్వ ఖజానాకు కన్నం వేస్తూ రోజువారి లక్షల రూపాయలను అక్రమంగా సంపాదించుకుంటున్న పరిస్థితులు నిత్య కృత్యంగా మారాయి. కంచె చేను వేసిందన్న చందంగా డేగ కళ్ళతో పట్టణాన్ని నిత్యం పర్యవేక్షిస్తున్న పోలీస్ శాఖ కనుసన్నలలో ఇసుక అక్రమ రవాణా వ్యవహారం కొనసాగుతుండడం విమర్శలకు తావిచ్చేదిగా మారింది. కాగా గడిచిన కొద్ది రోజుల క్రితం ఆంధ్ర నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆదివారం రాత్రి స్థానిక అంబేద్కర్ సెంటర్లో మరో రెండు లారీలను అదుపులోనికి తీసుకోవడం గమనార్హం. అయితే స్థానికంగా ఏతి నుండి ఇసుకను తరలిస్తున్న ముఠా నుండి సెటిల్మెంట్లు జరిగిన క్రమంలో గతంలోలా ఆంధ్రా నుండి తరలిస్తున్న ముఠా సభ్యులతో సయోధ్య కుదరని కారణంగానే తమ లారీలను పోలీసులు ఆపుతున్నారు అంటూ లారీల యజమానులు పేర్కొనడం ఈ వ్యవహారంలో కొసమెరుపు.

**ఉదయం ఎడ్ల బండ్లతో రాత్రిళు ట్రాక్టర్లతో...**

అనుమతి లేకుండా తరలించే ఏ విధానమైనా అక్రమమే. దీనిని తీసిరాదంటూ ఉదయం వేళల్లో పదుల సంఖ్యలో ఎడ్ల బండ్లతో ఇసుకను ఏటి నుండి తరలిస్తున్నారు. ఇప్పుడు 15 ఏళ్ల క్రితం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానికంగా ఉన్న ఇసుకను సదరు నిర్మాణ లబ్ధిదారుడు తరలించుకునేందుకు కల్పించిన వెసులుబాటు ఆసరాగా చేసుకొని మదిర ఏటిలోని ఇసుక అంతా తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తూ వ్యవహరించడం జరుగుతుంది. ఎడ్ల బండ్లతో తరలిస్తే లేని తప్పు ట్రాక్టర్లతో తరలిస్తే నేరం ఎలా అవుతుందని అంటూ స్థానిక ముఠా అడ్డగోలుగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటుంది. అధికారులు ఈ వ్యవహారాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఈ రాజకీయ జీవితం అంబేద్కర్ పెట్టిన భిక్ష





చేవెళ్ల అక్టోబర్ 10,(ప్రజాపాలన): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో రాసిన రిజర్వేషన్ వల్లనే నాకు ఈ రాజకీయ జీవితం, ఆయన పెట్టిన బిక్ష అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. మంగ్రం అల్లాఅవ్రెఅర్డ మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని రేగడి ఘనపూర్ గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ నూతన ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కాలే యాదయ్య రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి , మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, ల తో కలిసి అంబేద్కర్ యువజన సంఘం, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. చదువుకునే స్వేచ్ఛ లేని రోజుల్లో బడి బయట కూర్చుని పాటలు విని, వీధిలైటు వెలుతురు కింద కూర్చుని చదువుకుని భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,కులవృక్ష ఊరేగుతున్న కాలంలో, అనేక సాంఘిక అసమానతలను ఎదుర్కొని ఎంతో కష్టపడి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, హోర్నిశలు తన జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.

ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి హక్కులు కల్పించి,ఆర్థిక సామాజిక, రాజకియంగా ఎదిగినందుకు హక్కులు కల్పించినరని అన్నారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవించడానికి కారణం డాక్టర్ బాబాసాహెబ్ రాసిన భారత రాజ్యాంగమని, రాజ్యాంగం లో రాసిన రిజర్వేషన్ల వల్లనే ఈ రాజకీయ పదవులు అనుభవిస్తున్నామని, ఈ జీవితం ఆ మహానుభావుడు పెట్టిన బిక్ష అని కాలే యాదయ్య అన్నారు. అంబేద్కర్ ముందుచూపుతో రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేసుకోవడానికి వీలు కలిగిందినీ, ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రతీక రాష్ట్ర ఏర్పడిందని అన్నారు.యువత మహనీయుల జీవిత చరిత్ర తెలుసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు..-డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణలో సభా ప్రాంగణంలోని ఫ్లెక్సీలో మహనీయుల ఫోటోలు పెట్టక పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందిఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు నాగార్జున రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు వెంకటయ్య, వెంకటేశం గుప్తా, నరహరి రెడ్డి, మోహన్ రెడ్డి, కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ గని, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు మద్దేల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు బేగరిరాజు, ప్రభాకర్, మహేష్, గ్రామ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 10 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఎస్పి. సురేష్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కార్యచరణ విడుదలైన సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో సర్వేయలెన్స్ బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, మీడియా సర్టిఫికేషన్ %ఢ% మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయా బృందాలలో శాసనసభ నియోజకవర్గాల వారిగా విభజించబడి విధులు కేటాయించడం జరిగిందని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. మద్యం, నగదు, కానుక పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాజకీయ పార్టీలకు సంబంధించి ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో 1950, 08733-279411 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందించాలని తెలిపారు. రూ 50 వేల కంటే అధికంగా నగదు తరలించినట్లయితే తనిఖీలలో తగిన ఆధారాలు లేనట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని, 10వేల కంటే ఎక్కువ విలువ గల మద్యం తరలించినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. నెట్‌వర్క్‌పై సి - విసిల్ ద్వారా ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో సంబంధిత ప్రదేశానికి చేరుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మద్యం, నగదు, కానుకల పంపిణీ అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భాలలో స్వాధీనం చేసుకున్న వాటిని పంచనామా నిర్వహించి 24 గంటలలోగా సమర్పించాలని, ప్రతిరోజు ఫ్లయింగ్ స్క్వాడ్ నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పఫ్లయింగ్ స్పాడ్ - స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో సర్వేయలెన్స్, అకౌంటింగ్, ఎక్సైజ్, మీడియా సర్టిఫికేషన్ %ఢ% మానిటరింగ్ కమిటీల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజ్మీర శ్యాం నాయక్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 10 (ప్రజాపాలన,ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆజ్మీరా శ్యామ్ నాయక్ కు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు మంగళవారం రోజ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించి, కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలేష్, రైతు అధ్యక్షుడు మారుతీ పటేల్,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, మండల అధ్యక్షుడు సాయి కృష్ణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సంఘం జిల్లా నాయకులు ప్రశాంత్, తరుణ్, మహేష్, సాయి, సిద్ధూ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 10 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఎన్నికలు సజావుగా సాగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల సెక్టోరల్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని, ఒక సెక్టోరల్ అధికారి పరిధిలో 6 నుండి 9 పోలింగ్ కేంద్రాలు ఉండే అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాలలో వసతులు, ర్యాంపులు, నీటి వసతి, ఫర్నిచర్, విద్యుత్, ఫ్యాన్లు, పోలింగ్ కేంద్రంలో ఏదైనా మరమ్మత్తులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసి అన్ని వసతులను పరిశీలించి సంబంధిత ఫార్మాట్లో వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు జరిగే వారం ముందు నుండి సెక్టోరల్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ సిబ్బందిని తీసుకువెళ్లి తిరిగి తీసుకురావడం, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం, పోలింగ్ కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం, రిజర్వు ఈ వి ఎం అందుబాటులో ఉంచుకోవడం, ఎన్నికల రోజున కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసిల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి పోలింగ్ కేంద్రంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటర్ యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో సురేష్ తో కలిసి మాట్లాడుతూ ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటర్ల యజమానులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని తెలిపారు. కరపత్రాలు, నమూనా బ్యాలెట్ ముద్రించే సమయంలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికల అధికారుల అనుమతి తీసుకోవాలని, రాజకీయ పార్టీలు సంబంధిత అనుమతులు పొందిన తర్వాతనే ఎన్నికల ప్రచార పత్రాలు ముద్రించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమలుతో పోలీసుల దూకుడునగదు పట్టివేత




ఎర్రుపాలెం అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామంలోరాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలుతో ఎర్రుపాలెం పోలీసులు దూకుడు పెంచారు.తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. నియోజకవర్గంలో ఎర్రుపాలెం ఆంధ్ర సరిహద్దు కావడం విశేషం ఇందులో భాగంగా విజయవాడ కొణతం జనార్ధన్ సన్నాఫ్ జానకిరామయ్య కు చెందిన ఎటువంటి ఆధారాలు లేకపోవడం వలన లక్ష రూపాయలు జప్తు చేసి నగదు స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దు ప్రాంతమైన ఎర్రుపాలెం, పెద్దాపురం ఏరియాలలో పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్సై ఎం సురేష్ తెలిపారు.

## మున్సిపాలిటీలో మడిపల్లి చెక్ పోస్ట్ వద్ద టౌన్ పోలీస్ శాఖ ముమ్మరంగా తనిఖీలు



మధిర అకబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం సాయంత్రం మడుపల్లి చెక్పోస్ట్ వద్ద టౌన్ ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు విజయవాడ, పెనుగంచిప్రోలు ఆంధ్ర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాల్ని పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు







## పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా : నీలం మధు



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. మంగళవారం చిట్కుల్ గ్రామంలోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ వర్గానికి బిఆర్ఎస్ పార్టీ ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా తమ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారని అన్నారు. తాను పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమని, ఏదైనా పార్టీ టికెట్ కేటాయించి తమ సామాజికవర్గానికి గౌరవం కల్పిస్తే ఆ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనను, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, ఎన్నో విధాలుగా అవమానించారని, అక్రమ కేసులు నమోదు చేశారనీ ఆరోపించారు. బహుజన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలే తన ఎన్నికల మానిఫెస్టో అని, ఈ నెల 16వ తేదీన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటాననీ అన్నారు. తనను ఆశీర్వదించిన ప్రతిఒక్కరికీ అండగా ఉంటానని, ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, మహేందర్ రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన కార్యకర్తలు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.






జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 11,అక్టోబరు 2023**

## జనగణనపై కుల కౌటిల్యాలు

సార్వత్రక ఎన్నికలు ముగిసిన వెంటనే జనగణన జరిపి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రకటించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జనాభా లెక్కల సేకరణలో భాగంగా కుల జనగణన కూడా జరపాలంటూ కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. అసలు సార్వత్రక ఎన్నికల్లో తమ పరిస్థితి ఏమిటో తెలియకుండానే ప్రతిపక్షాలు ఆ తర్వాత జరిగే జనగణన గురించి కుల రాజకీయాలు ప్రారంభించాయి! 1990వ దశకంలో అప్పటి ఉప ప్రధాని దేవీలాల్‌పై రాజకీయ ఆధిపత్యం కోసం ప్రధానమంత్రి విపి సింగ్ దేశంలో కులాల మధ్య చిచ్చును రేకెత్తించారు. 1990 ఆగస్టు 1న కేంద్రమంత్రివర్గం నుంచి దేవీలాల్‌ను తొలగించిన వారం రోజుల్లోనే విపి సింగ్ ప్రభుత్వోద్యోగాల్లో ఓబీసీలకు రిజర్వేషన్‌ను విస్తరిస్తూ మండల్ కమిషన్ సిఫార్సులను ఆమోదించారు. నిజానికి ప్రభుత్వం తీసుకునే ప్రతి కీలక నిర్ణయాన్నీ నేషనల్ ఫ్రంట్ సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించాలన్న ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని విపి సింగ్ విస్మరించారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీతో ఏ మాత్రం చర్చించలేదు. బీజేపీ నిజానికి రిజర్వేషన్లకు ఏనాడూ వ్యతిరేకం కాదు. 1990 అక్టోబర్ 1న న్యూఢిల్లీలో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించేందుకు పార్టీ సానుకూలత వ్యక్తం చేసింది. అయితే మద్దతునిచ్చిన పార్టీలతో చర్చించకుండా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల గురించి ఏ మాత్రం ఆలోచించకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకోసమే ఒక నిర్ణయం తీసుకుంటే జరిగే ప్రమాదాల గురించి నాడు బీజేపీ నేతలు వాజపేయి, ఆడ్వాణీ హెచ్చరించారు. వారు హెచ్చరించినట్లే దేశంలో శాంతియుత పరిస్థితులు భగ్నంకావడమే కాకుండా అనేకమంది ప్రాణాలు, ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇవాళ దేశవ్యాప్తంగా కులజనగణన జరగాలని 'ఇండియా' కూటమి నేతలతో పాటు డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి తన బామ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ మండల్ కమిషన్ సిఫార్సులను బుట్టదాఖలు చేసిన విషయం తెలియకపోవచ్చు. 1979 డిసెంబర్‌లో నాటి ప్రధాని మొరార్జీ దేశాయ్ మాజీ ఎంపి, బిహార్‌కు చెందిన సోషలిస్టు నేత బిందేశ్వరీ ప్రసాద్ మండల్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1980 డిసెంబర్‌లో మండల్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. అన్ని ప్రభుత్వోద్యోగాల్లోనూ, ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లలోనూ ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ నివేదికలో సూచించారు. ఇందిరాగాంధీ కానీ, ఆమె తర్వాత అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ కానీ మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసేందుకు ఎలాంటి చొరవా చూపలేదు. పదేళ్లకు పైగా అవి ఫైళ్లలోనే ఉండిపోయాయి. 1990 సెప్టెంబర్ 6న రాజీవ్ గాంధీ లోక్‌సభలో మండల్ కమిషన్ సిఫారుసులపై చర్చిస్తూ విపి సింగ్‌ను తీవ్రంగా విమర్శించారు. దేశ సమగ్రత, సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని నిందించారు. విపి సింగ్ దేశమంతటా కులఘర్షణలను పురికొల్పారని ఆరోపించారు. '15సంవత్సరాల పాటు న్యాయమూర్తిగా ఉన్న వెనుకబడిన వర్గాల వ్యక్తి విద్యాధికుడు ఒకరు తర్వాత రాజకీయాల్లో చేరి మంత్రి అయ్యారు. ఆయనకు, ఆయన పిల్లలకు రిజర్వేషన్ కల్పించాలా? రిజర్వేషన్ల ప్రయోజనాలు మంత్రులు, వారి కుమారులు, వారి కుటుంబాలు మాత్రమే దక్కించుకోవాలా?' అని రాజీవ్ ప్రశ్నించారు. మండల్ కమిషన్‌ను వ్యతిరేకించడమే కాకుండా ఓబీసీ రిజర్వేషన్లను అమలు చేయడంలో కూడా కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. ఆ పార్టీ ఏనాడూ ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ పూర్తిగా కల్పించలేదు. భారతీయ జనతా పార్టీ అప్పుడూ ఇప్పుడూ వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న విషయంలో ఒకే వైఖరి అవలంబిస్తోంది. వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే కాకుండా సామాజిక సంక్షేమ పథకాలు సమాజంలో నిరుపేదలకు చేరాలన్నదే మోదీ ధ్యేయం. కేవలం సామాజిక న్యాయమే కాదు, సామాజిక సమగ్ర న్యాయం కల్పించడమే బీజేపీ సిద్ధాంతం. ఈ దేశంలో మతపరంగా రిజర్వేషన్ లేదు. అయినప్పటికీ ముస్లింలలో అత్యంత వెనుకబడిన, నిరుపేదలైన పస్మందా వర్గాలకు సామాజిక న్యాయం కల్పించేందుకు బీజేపీ అనేక చర్యల్ని చేపట్టింది. ఓబీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించాలన్న ఉద్దేశంతోనే మోదీ ప్రభుత్వం ఓబీసీల వర్గీకరణపై రోహిణీ కమిషన్‌ను నియమించింది. కేవలం 12 ఆధిపత్య ఓబీసీ కులాలు మాత్రమే రిజర్వేషన్ ప్రయోజనాలు చేజిక్కించుకుంటున్నాయని తెలుస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ వివక్షను అంతం చేసేందుకు నడుం కట్టింది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన విశ్వకర్మ పథకం ఓబీసీ వర్గాలకు చెందిన కంసాలి, వడ్రంగి తదితర 18 రకాల చేతి వృత్తులకు చెందిన వారికి ఇతోధిక లబ్ధి నివ్వనున్నదని గుర్తుంచుకోవాలి. వీరికి శిక్షణ నందించడమే కాక, రుణాలు, మార్కెట్ మద్దతును అందించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు. దాదాపు 50 శాతం మంది ఓబీసీలకు ఈ పథకం వల్ల ప్రయోజనం కలుగుతోంది. కాంగ్రెస్, ఇతర పార్టీల హయాంలో మండల్ కమిషన్ సిఫారసుల అమలు విఫలమైనందువల్లే సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో అసంతృప్తి పెరిగి బీజేపీ వైపు మొగ్గు చూపాయి. కులజనగణనకు బీజేపీ వ్యతిరేకంకాదు. కాని ఆ అంశాన్ని రాజకీయం చేసి కులాల మధ్య చిచ్చును రేకెత్తించడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. బిహార్ శాసనసభలో కులజనగణనపై రెండుసార్లు తీర్మానం ఆమోదించినప్పుడు నితీశ్ కుమార్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు నిచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. భారతీయ జనతా పార్టీ తనకు సామాజిక న్యాయం అందిస్తోందని విశ్వసించినందువల్లే ఆదివాసీలు, దళితులతో పాటు పెద్ద ఎత్తున ఓబీసీలు బీజేపీకి ఓటు వేశారు. గత ఎన్నికల్లో బీజేపీకి 37.6 ఓటు శాతం రావడానికి ఓబీసీలే కారణం. ఇవాళ 303 బీజేపీ లోక్‌సభ సభ్యుల్లో 85 మంది ఓబీసీలే. అంటే లోక్‌సభలో ఓబీసీలకు బీజేపీ 29 శాతం ప్రాతినిధ్యం కల్పించిందని అర్థమవుతోంది. అంతేకాదు, దేశ వ్యాప్తంగా బీజేపీకి 1358 మంది ఎమ్మెల్యేలు ఉండగా అందులో 27 శాతం బీసీలే. బీజేపీ శాసనమండలి సభ్యుల్లో కూడా 40 శాతం ఓబీసీలే. మోదీ ప్రభుత్వ హయాంలోనే ఓబీసీ కమిషన్‌కి రాజ్యాంగ హెూదా కల్పించింది. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్రాలు తమ ఓబీసీ జాబితా తామే రూపొందించుకునేందుకు వీలు కల్పించింది. అన్ని స్థాయిల్లో ఓబీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్న భారతీయ జనతా పార్టీ నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా ఓబీసీ వర్గానికి చెందిన నేత అయినప్పుడు వివిధ వర్గాల్లో చిచ్చుపెట్టేందుకు ప్రతిపక్షాలు చేసే కుల రాజకీయాలను ప్రజలు తిరస్కరించక తప్పదు.

# అంబేద్కర్ లోహియాల మార్గమే బి.సి.లకు విముక్తి

భారతదేశంలో ఓ.బి.సి.లు సామాజిక వృత్తులు నెరపిన ఉత్పత్తికారులు, భారతదేశ శిల్పకారులు. భారతదేశాన్ని శ్రమించి నిర్మించిన శిల్పకారులు మానవీయులు. భారతదేశంలో కొండలు, నదులు, ఎడారులు, అడవులు, మైదానాలు, సముద్రాలు, లోయలు ప్రధానమైనవి. ఈ ఉత్పత్తికారుల జీవన విధానమంతా ఈ ప్రాకృతిక వ్యవస్థను తమ జీవన విధానానికి అనుకూలంగా మార్చుకున్న మహోన్నతులు వీరు. జీవించడం అంటే శ్రమించడం శ్రమించడంలోనే జీవన సౌందర్యం వుంది. శ్రమ నుండే ఆహార ఉత్పత్తి జరుగుతుంది. శ్రమ చేసిన మనిషే వికాసవంతంగా వుంటాడు. శ్రమలేని మనుషులు నిర్భాగ్యులుగా, నిద్రాణులుగా, భిక్షకులుగా, బీరువులుగా జీవిస్తారు. శ్రమ జీవన సౌభాగ్యం. శ్రమ చేయని జాతులు ఉత్పత్తి శక్తులకు భిన్నంగా జీవించారు. ముఖ్యంగా భారతదేశంలో భూస్వామ్య కులాల హక్కు పెత్తనం బి.సి.ల సామాజిక హక్కులను హరించాయి. ముఖ్యంగా ఆయా రాష్ట్రాలలోని భూస్వామ్య కులాలు ఆయా కాలాల్లో రాజ్యాధికారం నుండి తపించిన బ్రాహ్మణాధిపత్యాన్ని ఈ భూస్వామ్య కులాలే చేపట్టాయి. ఆంధ్రప్రదేశ్ గురించి చెప్తూ రామ్ మనోహర్ లోహియా ఆనాడే ఇలా విశ్లేషించారు. రాజకీయాధికారం నుంచి ఉన్నత కులాలను వంచితులను చేయడమంటే ఆర్థిక, తదితర అధికారాలను కూడా వారిని వంచితులను చేయడం అనీ కాదు. రాజకీయాధికారం నుంచి వారిని వంచితులను చేసే పని, ఎక్కడ కూడా, దక్షిణ భారతంలో కూడా పూర్తిగా జరుగలేదనేది మొదటి విషయం. ఉన్నత కులాలకు బ్రాహ్మణులే ఏకైక ప్రతినిధులుగా భావించి, తమిళనాడులో వారిని, విధానసభల నుంచీ, పరిపాలనాధికార పదవుల నుంచీ, తొలగించే కార్యక్రమం ఇటీవలికాలంలో నిరంతరంగా కొనసాగుతూ ఉన్నది. అయినప్పటికీ వారు ఈనాటికి కూడా అద్భుతమైన విశిష్ట పదవులను అధిష్టించే వున్నారు. జనాభాలో వారి సంఖ్య 4 శాతమే అయినప్పటికీ గెజిటెడ్ అధికారుల్లో వారిసంఖ్య 40 శాతం దాకా ఉన్నది. ఒకప్పుడు 60 శాతం దాకా ఉన్నత పదవులను వారే కబళించేవారు. మరొక విశేషం ఏమిటంటే తమిళ బ్రాహ్మణులు ఆర్థిక రంగంలో అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. భారతదేశాన్ని వదిలివెళ్లిపోయే ఆంగ్లేయుల నుండి మౌంటురోడ్డును బ్రాహ్మణులు నిరంతరం కొనుగోలు చేసుకున్నారు. సర్వసాధారణంగా బ్రాహ్మణుల పరిస్థితి దిగజారుతున్నది గానీ, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా సరే వారి పరిస్థితి పట్ల విచారపడటం సరైందికాదు. తమిళ పరిస్థితి చాలా చిక్కుముడి. ద్రావిడోద్యమం, బ్రాహ్మణేతరతత్వం కాంగ్రెసును, కాంగ్రెసుకు విరోధులైన పార్టీలనూ కూడా సమానంగా ప్రభావితం చేశాయి. రెండు ద్రవిడ కజగాలూ ద్రావిడమైనవే. కాంగ్రెస్ పార్టీ కూడా లోలోపల కాస్త సరళమైన పద్ధతిలో అటువంటిదే. బ్రాహ్మణులూ, ఆర్యులూ, ద్రావిడులు, ఉత్తర భారతం, దక్షిణ భారతం, హిందీ–తమిళం అనే ఈ నాలుగు రకాల తగాదాలను కొనసాగించడమే ద్రవిడ ఉద్యమతత్వం. కాంగ్రెస్‌లోనూ, కాంగ్రెస్ నిరోధ పక్షాలలోనూ ఈ తత్వం సమానస్థాయిలో ఉంటూనే ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ఇంకా – అఖిల భారత స్థాయి అనే స్పృహ అయినా ఉన్నది. కాంగ్రెస్ విరోధ పార్టీలకు అది కూడా లేదు కనుక, కాంగ్రెస్ వ్యతిరేక ద్రావిడోద్యమంలో హిందీకి వ్యతిరేకత, ఉత్తర భారతానికి వ్యతిరేకత, బ్రాహ్మణులకు వ్యతిరేకత, ఎటువంటి అవకాశం లభించినా తీవ్రమైన స్థాయిలో కొనసాగుతుంది. అయితే అదంతా స్థాయీ భేదమే. అధికార పార్టీగా ఉన్నందువల్ల కాంగ్రెస్ పార్టీకి అధిక ప్రభావం ఉంటే ఉండవచ్చుగాక! ద్రావిడ భావనను తనకు అనుకూలంగా బాగా వాడుకున్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీయే. ఆర్థిక కార్యక్రమాలు స్పష్టంగా లేకపోయినందువల్ల, భవిష్యత్తును గురించి నిశ్చయంగా జోస్యం చెప్పడం కష్టతరం. ఆర్థిక కార్యక్రమాల విషయానికి వస్తే కాంగ్రెసుకు విరోధులైన ద్రావిడ పార్టీలు కాంగ్రెస్ పార్టీ వారికన్నా కూడా అస్పష్టంగా ఉన్నారు. ఉత్తర – దక్షిణ భారతాల తగాదా, ఇటువంటివే మరికొన్ని అస్పష్టమైన ద్వేషపూరిత



వివదాలలో పడి, వాటిల్లో కొన్ని పార్టీలు, కులతత్వానికి చెందిన అసలు విషయానికి దుమ్ముపట్టించాయి. ఉన్నత కులాల ప్రభావం నుంచి విముక్తమైపోయినటువంటి రెండు ద్రావిడ ప్రవాహాలూ, భౌగోళిక, భాషాపరమైన ద్వేషపూరిత ఆవేశాల నుంచి కూడా విముక్తం అవుతూపోయి, కులాలను నిర్మూలించడం ఒక్కటే ఏకైక లక్ష్యంగా పనిచెయ్యడానికి పూనుకున్నట్లయితే, అందులో ఒకటి యధాస్థితివాదాన్నీ, పెట్టుబడిదారీ వ్యవస్థనూ సమర్థిస్తూ మరొకటి తీవ్రవాద సమాజవాద ఆర్థిక సిద్ధాంతాలను సమర్థించేదిగా రూపొందినట్లయితే శుభపరిణామాలు సంభవించి ఉండేవి. నిజానికి ఆంధ్రప్రదేశ్‌లో బి.సి.లు సంపద సృష్టికర్తలు. నదీ నాగరికతనుండి వ్యవసాయ సంస్కృతిని రూపొందించే క్రమంలో నదుల నుండి పంట కాల్వలు నిర్మించడం, ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయ భూములను రూపొందించటం వంటి కీలక పరిణామాలకు మూల భూతులైన వడ్డెర, ఉప్పరల కంటే పిండ జీవనులు ప్రతిభావంతులా? పలుగు, పార, తట్ట, సుత్తి వంటి ఉత్పత్తి పరికరాలతో మొత్తం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను మూల శక్తులైన వీరిని, వీరి ప్రతిభను, వీరి సామార్థ్యాన్ని, వీరి ఉత్పత్తి పరికరాల నుండి ఉత్పన్నమైన ఆర్థిక సంపదను అపహరిస్తున్న పరాన్న భుక్కులు వీరి ప్రతిభను గణనంలోకి తీసుకున్నారా?. పెను చలికి మానవులు వణికి వణికి చనిపోతున్న నాడు, గొఱ్ఱె ఉన్ని నుండి గొంగళి నేసి మానవుని రక్షించిన గొల్లవానికంటే ప్రకృతి శాస్త్ర ప్రతిభ ఎవరిలో వుంది? గొఱ్ఱెల మందలతో అడవులలో, కొండలలో తిరుగుతూ ఒక్క గొంగళితో తనను తాను రక్షించుకొంటూ చేతి కఱ్ఱతో వేల కొలది గొఱ్ఱెలను రక్షిస్తూ, గొఱ్ఱెను ఒడిలో పండ బెట్టుకొని దాని సున్నితమైన శరీరానికి యిసుమంత నొప్పి తగలకుండా ఆ ఉన్నిని తరిగి ఆ ఉన్నిని తొడ మీద అత్యంత నైపుణ్యంగా పేని గొంగళి నేసే ఆ ప్రతిభ నెయ్యిని, నవధన్యాలను నిప్పుల్లో పోసి యాగం అని పేరు పెట్టి భోగం అనుభవించే అగ్రవర్ణులకు ఉందా? గణ వ్యవస్థకు యాదవులు సంకేతం. గణ వ్యవస్థలో వున్న సంస్కృతి వారిలో మనకు కనిపిస్తుంది. మాతృస్వామ్య వ్యవస్థ వీరికి ప్రధానంగా వుండేది. అనార్యాగణాల్లో ఒకరైన వీరిని తమలో కలుపుకోవడానికి ఆర్య జాతులు 'కృష్ణ' పాత్రను సృష్టించి, హిందూ సంస్కృతిలోకి తరువాత కాలంలో కలుపుకున్నారు. మాతృస్వామ్య వ్యవస్థలో వీరు మొదటిగా – చెంచేరి, కావేరి, పైడితల్లి మొదలగు వారిని పూజించేవారు. ఆ వైదికుల తరపున వైదికులతో యుద్ధం చేసిన గణాల్లో యాదవులు ముఖ్యులు. క్షత్రియ రాజైన మను సిద్ధిని ఎదిరించి బ్రాహ్మణ సేనాధిపతైన ఖడ్గతిక్కన్నను వధించిన కాటమరాజు 'గొల్ల రాజు' ప్రతిభావంతుడు కాదా? యదుగణం అనార్య గణాల్లో ప్రసిద్ధమైంది. వీరందరిని గలిపి యాదవులంటున్నారు. పూనిగొల్ల, పూజగొల్ల, ఎర్రగొల్ల, పెద్దేటి గొల్ల, అనే పేరులతో ఆంధ్రాలో వున్నవారు వ్యవసాయము, పశుసంపదను కలిగి వున్నారు. వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గౌడ శెట్టిబలిజలు తాడికల్లు గీయడంలో ఎంతో చాకచక్యం చూపిస్తున్నారు. ఆంధ్ర దేశవ్యాప్తంగా ఎన్నో లక్షల పూరిళ్ళకు తాటాకు కొట్టడంగాని, కల్లుగీయడం గాని ఎంతో నైపుణ్యంతో కూడిన పని. పదునుగల కత్తులను బొడ్డు చుట్టూ గుచ్చుకొని మోకుతో పైకిపాకుతూ మోకు ఆధారంగా కాళ్ళ మీద నిలబడి తాటాకు కొట్టడం కాని , కల్లు గీయడం కాని ఎంతో ప్రతిభావంతమైన పని, అక్కడ నుండి జారి పడి, ఆ పదునైన కత్తులు గుచ్చుకొని మరణించిన వారెందరో! చారిత్రకంగా వీరికి ప్రసిద్ధివుంది. నైజామును ఓడించి హైద్రాబాదును పట్టుకొన్న సర్ధారు పాపడు గౌడ జాతీయుడే. నిజానికి సాంఘీక వ్యవస్థ నిర్మాణంలో ప్రతిభావంతులైన వీరికి ఆయా రంగాలను అప్పజెప్పి అక్షర ప్రతిభావంతులు అక్షర రాజ్యాలు ఏలుకోగలరా? వ్యవసాయదారుడికి భూమి, నేతపని వారికి జౌళివ్యవస్థ అప్పజెప్పగలరా? దూది ఏకి గింజలు తీసి దిండ్లు, పరుపులు తయారుచేసి, దూది వడికి చరకాలో దారం తీసి ఖాదీ వస్త్ర పరిశ్రమకు శ్రమ ధారబోస్తున్న 'దూదేకులు' భారతదేశానికి ఎంతో సేవ చేశారు. "నూరు భాషా' లుగా పిలువబడుతున్న వీరు దుర్భరమైన పేదరికంలో జీవిస్తున్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగి సమకూర్చుతూ జీవిస్తున్న కుంకుమ దాసరులు కృష్ణ బలిజులుగా పిలవబడుతున్నారు. వీరు కూడా రాష్ట్రంలో గణనీయంగానే వున్నారు. వీరి కళను వాడుకున్నారే గాని వీరిని పట్టించుకున్నవారు లేరు. నిజానికి ఈ మహోన్నతమైన సామాజిక జాతులకు ఆర్థిక, రాజకీయ ద్రోహం జరిగింది. ఈ రోజు నితీష్ కుమార్ బి.సి.జనగణనను చేసారు. బీహార్ గణాంకాలు వెల్లడిస్తున్న వాస్తవాలు మనల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి. ఏ కులానికి ఆ కులం తమ జనాభా ఎక్కువని చెప్పుకోవటం ఎన్నికల సమయంలో రివాజే అయినా మొత్తంగా చూసుకుంటే దేశ జనాభాలో ఓబిసీల శాతం అత్యధికమన్నది అందరూ ఎప్పటి నుంచో అంగీకరిస్తున్న సత్యం. బీహార్ గణాంకాలు ఆ సంగతినే ధ్రువీకరించాయి. అయితే అభివృద్ధి ఫలాలు ఈనాటికీ అందుకోలేని అశక్తతలో అనేక కులాలున్నాయని ఈ గణన వెల్లడిస్తోంది. ఇది ఆందోళన కలిగించే అంశం. బీహార్ గణాంకాలు ఆ సంగతినే ధ్రువీకరించాయి. అయితే 13.07 కోట్ల జనాభాలో ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసి) సంఖ్య మూడున్నర కోట్లు (27 శాతం) కాగా, అత్యంత వెనకబడిన వర్గాలు 4.70 కోట్లు (36 శాతం) అని నివేదిక వెల్లడిస్తోంది. అంటే మొత్తంగా వెనకబడిన వర్గాల జనాభా 63 శాతం. రాష్ట్ర జనాభాలో 2.6 కోట్లు ( 20 శాతం) ఎస్సీలు, 22 లక్షల మంది (1.6 శాతం) ఎస్టీలు, జనరల్ క్యాటగిరీలో వున్న ఆధిపత్య కులాలు 15.5 శాతం కాగా, ముస్లింలు 17.7 శాతం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు ఇతర మతాల వారూ ఒక శాతం లోపేనని నివేదిక తెలిపింది. దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పర్యవసానంగా దేశవ్యాప్తంగా కుల వృత్తులు తీవ్ర సంక్షోభంలో పడి నిరసనలు వెల్లువెత్తాక అట్టడుగు వర్గాల సంక్షేమానికి ప్రభుత్వాలు కొత్త విధానాలు రూపొందించాయి. కానీ ఈ మొత్తం వ్యవహారం చీకట్లో తడుములాటగానే వుంటున్నదన్న విమర్శలు ఆనాటి నుంచీ వున్నాయి. ఎందుకంటే సాధికారకమైన గణాంకాలు లేకపోవడంతో 1979లో కేంద్రంలోని అప్పటి జనతా పార్టీ ప్రభుత్వం నియమించిన మండల్ కమీషన్ నివేదిక అంచనాలనే అన్ని ప్రభుత్వాలూ అనుసరిస్తున్నాయి. ఓబీసీలు 52 శాతం వుంటారని ఆ నివేదిక అంచనా వేసింది. అయితే ఈ శాతం మరింత ఎక్కువుండొచ్చని పలువురు సామాజిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతూ వచ్చారు. ఇప్పుడు బీహార్ గణాంకాలు ఆ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. బహుశా దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తే ఇదే రుజువయ్యే అవకాశం వుంది. బీహార్‌లో జరిగిన బి.సి. కుల గణన దేశానికి ఒక నమూనా ఇచ్చింది. ఇది అన్నీ రాష్ట్రాల్లో జరగాలి. మహాత్మాఫూలే, అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు వీరంతా బి.సి.ల రాజకీయ సామాజిక విప్లవం కోసం పని చేసారు. అయితే బి.సి.లకు రాజ్యాధికారం దూరమవుతూనే వస్తుంది. రాజ్యాధికారం వున్నప్పుడే వనరులు పంచబడతాయి. అగ్రకులాల చేతుల్లో రాజ్యాధికారం వున్నంత కాలం బి.సి.లకు రాజ్యాధికారం దక్కదు. అందుకే మాన్యశ్రీ కాన్షీరామ్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు స్త్రీలు జనాభా నిష్పత్తిని బట్టి సీట్లు సంపాదించి గెలిచి తమ నాయకుణ్ణి స్వతంత్రంగా ఎన్నుకుని రాజ్యాధికారం చేపట్టినప్పుడే సమసమాజ నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అంబేద్కర్ రాజ్యాధికారమే ప్రధానమైన తాళం (కీ) అని చెప్పారు. బహుజన రాజ్యాధికారం రాకపోతే కార్పోరేట్ సంస్థలు ఈ దేశ వనరులన్నీ అమ్ముకొని ఈ దేశాన్ని మరొకసారి తాకట్టులోకి తీసుకెళ్తుంది. అందుకే దళిత బహుజన మైనార్టీ రాజ్యాధికారం కోసం చారిత్రాత్మకమైన పోరాటం నిర్మించుకుని రాజ్యాధికారాన్ని సాధించుకుందాం!

**డాక్టర్ కత్తి పద్మారావు.**

# ఎన్నికల సమరం...

హైదరాబాద్, అక్టోబరు 10, :: తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. అధికారికంగా ఎన్నికల ప్రక్రియ మొదలైంది. మొన్నటి వరకు ఓ లెక్క ఉంటే... ఇక నుంచి మరోలెక్క అన్నట్లు ప్రధాన పార్టీల అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నాయి. వ్యూహాలకు ప్రతివ్యూహాలు.. కౌంటర్లకు రీకౌంటర్లు... విమర్శలకు ప్రతివిమర్శలు... అటు నుంచి సౌండ్... ఇటు నుంచి రీసౌండ్... సెటైర్లు.. సీరియస్ కామెంట్స్? అబ్బో ఇలా ఒకటి కాదు...ఎన్నెన్నో సిత్రాలు ఇక చూడాల్సిందే..! రాజకీయ పార్టీలు వేసే ప్రతి అడుగు పక్కాగానే కాదు ప్లాన్ తోనూ ఉంటుంది..! ఎన్నికల నగారా మోగటంతో... సింగిల్ గా వచ్చేవారు ఎవరు ..? దోస్తీ కట్టి బస్తీమే సవాల్ అనేది ఎవరు..? పొత్తు పొడుపులు ఉంటాయా..? వార్ వన్ సైడ్ అవుతుందా..? లేక టగ్ ఆఫ్ వార్ ఉంటుందా..?వంటి ముచ్చట్లు తెలంగాణ పాలిటిక్స్ ను రసవత్తరంగా మార్చటం ఖాయమనే అనిపిస్తోంది.రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయి. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో(2014, 2018)... బీఆర్ఎస్(ఖీూ) విక్టరీ కొట్టి కుర్చీపై పాగా వేసింది. అయితే గత ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే... ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కంప్లీట్ గా



వేరుగా ఉన్నాయి. ఆ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీల మధ్యే పోరు అన్నట్లు సాగిపోయింది...! కానీ ఈసారి జరిగే ఎన్నికల్లో మాత్రం అలాంటి పరిస్థితి కనిపించటం లేదు. బీజేపీతో పాటు కొత్త పార్టీలు కూడా కొన్ని నియోజకవర్గాల్లో ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం కనిపిస్తోంది. ఆయా పార్టీల అధినేతలు కూడా పబ్లిక్ లో తెగ తిరిగేస్తున్నారు. ఫలితంగా ఈసారి ఫలితాలు ఎలా ఉండబోతాయనేది అందరిలోనూ ఉత్కంఠను రేపుతోంది.ఈ ఎన్నికల కోసం బీఆర్ఎస్ 114 మంది అభ్యర్థులను ప్రకటించింది. త్వరలోనే రెండో జాబితాను విడుదల చేయబోతుంది. ఇప్పటికే అభ్యర్థులు ప్రచారం షురూ చేశారు. పార్టీలోని కీలక నేతలైన కేటీఆర్, హరీశ్ రావు వరుసగా జిల్లాల పర్యటనకు వెళ్తున్నారు. పార్టీ తలపెట్టిన బహిరంగ సభల్లో ప్రసంగిస్తూ... ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు దాడిని మొదలుపెట్టారు. మరోసారి బీఆర్ఎస్ పట్టం కట్టాలని చెబుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలను టార్గెట్ చేస్తున్నారు. త్వరలోనే పార్టీ అధినేత కేసీఆర్ కూడా రంగంలోకి దిగబోతున్నారు. అక్టోబరు 16వ తేదీన మేనిఫెస్టో ప్రకటించనుంది బీఆర్ఎస్.మరోవైపు ఈసారి ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత సీరియస్ గా తీసుకుంది. ఇప్పటికే కీలకమైన హామీలను ప్రకటించిన జనాల్లోకి వెళ్తోంది. త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే పలు పార్టీలకు చెందిన నేతలకు కండువాలను కప్పింది. త్వరలోనే పార్టీలోని సీనియర్లు నేతలు... బస్సు యాత్రకు ప్లాన్ చేస్తున్నారు. కలిసిగట్టుగా పని చేసి... తెలంగాణ గడ్డపై హస్తం జెండాను ఎగరవేయాలి గట్టిగా భావిస్తున్నారు. పార్టీ హైకమాండ్ కూడా తెలంగాణపై గురి పెట్టింది. కీలకమైన సీడబ్ల్యూసీ భేటీ తో పాటు విజయభేరి సభతో తెలంగాణ ప్రజలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చే ప్రయత్నం కూడా చేసింది.తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అని చెబుతూ వచ్చిన బీజేపీ.... ఎన్నికల ఏడాదిలోకి వచ్చిన తర్వాత దూకుడు తగ్గిందనే వాదన ఉంది. ప్రధానంగా పార్టీ అధ్యక్షుడి మార్పుతో పాటు పలు పరిణామాలు ఆ పార్టీని ఇరకాటంలోకి నెట్టిసినట్లు అయిందనే వాదన గట్టిగా వినిపిస్తోంది. ఇదిలా ఉన్నప్పటికీ... వచ్చే ఎన్నికల కోసం గట్టిగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ, అమిత్ షా, నడ్డా వంటి జాతీయ నేతలు తెలంగాణలో పర్యటించారు. ఇటీవలే పసుపు బోర్డు, ట్రైబల్ వర్శిటీతో పాటు కృష్ణా ట్రిబ్యునల్ ప్రకటించి... తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందనే విషయాన్ని బలంగా చెప్పే ప్రయత్నం చేస్తోంది. త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. వీరు ఈ మేరకు ప్రభావితం చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ - కమ్యూనిస్టుల మధ్య పొత్తు ఉండేలా కనిపిస్తోంది. ఆ దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఇక బీజేపీ కూడా ఒంటరిగానే బరిలో ఉండనుంది. బీఎస్పీ, జనసేనతో పాటు తెలుగుదేశం పార్టీలు కూడా సింగిల్ గానే బరిలో ఉండేలా కనిపిస్తోంది. మరోవైపు వైఎస్ షర్మిల ఒంటరిగా బరిలో ఉంటారా.. ?కాంగ్రెస్ తో కలుస్తారా...? అన్నది తేలాల్సి ఉంది.మొత్తంగా చూస్తే.... ముచ్చటగా మూడోసారి గెలిచి... హ్యాట్రిక్ కొట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చూస్తుంటే... ఎలాగైనా ఈసారి పవర్ లోకి రావాలని కాంగ్రెస్ కసితో ఉంది. రెండు పార్టీలకు కాకుండా... తమకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని బీజేపీ అడుగుతోంది. ప్రజలను ఆలోచనలో పడేసే ప్రయత్నం చేస్తోంది. వైఎస్ఆర్టీపీ, బీఎస్పీ,జనసేన, టీడీపీ, తెలంగాణ జనసమితి పార్టీలు ఈసారి ఎలాంటి ప్రభావాన్ని చూపుతాయనేది కూడా కాస్త ఆసక్తికరంగానే ఉంటుంది. అయితే ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే... తెలంగాణలో మరోసారి తిరుగులేని రాజకీయ శక్తిగా మారుతుంది. అంతేకాదు దేశ రాజకీయాల్లోనూ కీలక పాత్ర అవకాశం ఉంటుంది. అది ఏ రూపంలో ఉంటుందనేది అప్పటి పరిస్థితులను బట్టి అంచనా వేయవచ్చు. ఇక కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ గడ్డపై హస్తం పార్టీకి తిరుగుండదు...! కానీ మరోసారి బోల్తా పడితే మాత్రం.. కథ కంచికే అన్నట్లు ఉంటుంది. తెలంగాణలో తామే అల్టర్నేట్ అంటున్న కమలనాథులు... అసెంబ్లీ ఫైట్ లో గట్టి పరీక్షనే ఎదుర్కొవాల్సి ఉంటుంది. వీటన్నింటికి సమాధానం దొరకాలంటే... ఆగాల్సింది ఫలితాలు వచ్చే వరకే...!

# ఎలక్షన్ సమయంలోనే ప్రజల సమస్యలు గుర్తుకొస్తాయా..?

**మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్.**



చేవెళ్ల అక్టోబర్ 10, (ప్రజాపాలన):ఎలక్షన్ సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కాలే యాదయ్య కు ప్రజా సమస్యలు గుర్తుకొస్తాయని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్ విమర్శించారు. మంగళవారం చేవెళ్ల మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ గౌడ్ ప్రజా పాలన పాత్రికేయులతో మాట్లాడారు.చేవెళ్ల మండల కేంద్రంలోని ముడిమాల గేటు నుండి రావులపల్లి కుర్దు వరకు రావులపల్లి నుండి మేడిపల్లి వరకు రోడ్డు గుంతలతో ప్రజల వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని.గత తొమ్మిది సంవత్సరాల నుండి ఈ మూడు గ్రామాల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలుఎమ్మెల్యే యాదయ్య కు కనిపించడం లేవా అని, విమర్శించారు.ఎలక్షన్లు రాగానే రోడ్లు వేస్తున్నామని, హడావిడి చేసి,గాలికి వదిలేస్తారని, మండిపడ్డారు.2018లో జీవో 111 తీసివేస్తామని, ప్రకటించి ఇప్పటివరకు తొలగించలేరని, ఇల్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కటిస్తామని మాయ మాటలతో, కాలక్షేపం చేస్తున్నారని, అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా దళితుల వద్ద ఉన్న ఉన్న భూమిని గుంజుకొని కార్పొరేట్ కంపెనీ పేరుతో, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు.రావులపల్లి గ్రామంలో ఇప్పటివరకు ఒక్కరికి కూడా దళిత బంధు రాలేదని,అన్నారు. ఎలక్షన్ సమయంలో టిఆర్ఎస్ నాయకులు , వచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు బంధు, ఇల్లు ఇస్తాం రైతులకు రుణమాఫీ చేస్తాం , అని మాయ మాటలును ప్రజలు ఎవరు నమ్మరని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలుతగిన బుద్ధి చెబుతారని,అన్నారు. పేదల ప్రజల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని , కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# యువ ఓటర్లే కీలకం...

హైదరాబాద్, అక్టోబరు 10, :తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు జరిగేవి మూడో దఫా అసెంబ్లీ ఎన్నికలు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో యువత ఎక్కువగా ప్రభావం చూపనున్నారు. తాజా ఓటరు జాబితా ప్రకారం ఏడు లక్షల మంది తొలిసారి ఓటు నమోదు చేసుకోగా... 35ఏళ్లలోపు ఓటర్లు 30శాతం కంటే ఎక్కువ మంది ఉన్నారు. దీంతో అన్ని పార్టీలు, అభ్యర్థులు యువతపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. యువతను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోని 3.14 కోట్ల మంది ఓటర్లలో దాదాపు ఏడు లక్షల మంది 18 నుంచి 19 ఏళ్ల మధ్య వారే. అలాగే, 75 లక్షల మంది ఓటర్లు 19 నుంచి 35 ఏళ్ల మధ్య వారే ఉన్నారు2014, 2018లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించింది. ఈసారి జరగబోయే ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని సీఎం కేసీఆర్ గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇక కర్ణాటక విజయం సాధించిన కాంగ్రెస్.. తెలంగాణలోనూ అదే ఫార్ములాతో గెలవాలని ఉవ్విళ్లూరుతోంది. ఇక... కమలం పార్టీ బీజేపీ కూడా తెలంగాణలో పాగా వేసేందుకు విశ్వప్రయత్నం చేస్తోంది. ఈ మూడు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. 2014లో దేశంలోని 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇప్పటి బీఆర్ఎస్, అప్పటి టీఆర్ఎస్... 119 స్థానలకుగాను 63 సీట్లు గెలుచుకుంది. సీఎం కేసీఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2019లో ఎన్నికలు జరగాల్సి ఉండగా... 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లారు సీఎం కేసీఆర్. అప్పుడు కూడా 119 స్థానలకుగాను 87 సీట్లు



గెలుచుకుని మళ్లీ అధికారం చేజిక్కించుకున్నారు. 2018లో కాంగ్రెస్, టీడీపీ, తెలంగాణ జనసమితి, సీపీఐలు కలిసి ప్రజాకూటమిగా ఏర్పడినప్పటికీ 22 స్థానాలు మాత్రమే దక్కించుకున్నాయి. ఇక, ఎంఐఎం ఏడు, ఇండిపెండెంట్లు రెండు, బీజేపీ ఒక సీటు మాత్రమే గెలుచుకుంది. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ 46.87శాతం ఓట్లను సాధించింది. ఇక... కాంగ్రెస్‌కు 19 సీట్లు వచ్చినా 28.43శాతం ఓట్లు మాత్రమే సాధించగలిగింది. బీజేపీకి 6.98 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. 2018 తర్వాత జరిగిన ఉపఎన్నికలు, లోక్సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ పుంజుకుంది. దుబ్బాక, హుజూరాబాద్‌లో బీజేపీ సభ్యులు గెలిచారు. మునుగోడులో బీఆర్ఎస్ గెలిచినా... బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో గెలుపెవరిది అన్నది.. ఈసారి స్పష్టంగా అంచనా వేయలేకపోతున్నారు విశ్లేషకులు. బీఆర్ఎస్ హ్యాట్రిక్‌పై ఆశలు పెట్టుకున్నా... ఈసారి స్పష్టమైన మ్యాజిక్ ఫిగర్ రాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ కూడా... కేసీఆర్ మ్యాజిక్ ముందు నిలబడలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇక ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న బీజేపీ గ్రాఫ్ పెరగడం కూడా అంత సులువు కాదన్న చర్చ జరుగుతోంది. మరి... ఈసారి అధికారం చేపట్టబోయే పార్టీ ఏది అన్నది ఉత్కంఠగా మారింది. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ కంటే సీఎం కేసీఆర్ ఎన్నికల క్షేత్రంలో ముందే ఉన్నారు. పార్టీ అభ్యర్థులను ముందుగానే ఖరారు చేసేశారు. 119 స్థానాలకు గాను 115 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. టికెట్లు రాని అసంతృప్తుల్లో కొందరు పార్టీలు మారిపోగా... మరికొందరిని అధిష్టానం బుజ్జగించింది. దీంతో పార్టీ టికెట్ల లొల్లి దాదాపుగా ఒక కొలిక్కివచ్చింది. మరోవైపు... ప్రచారంలోనూ బీఆర్ఎస్ ముందే ఉంది. సీఎం కేసీఆర్ స్వల్ప అస్వస్థతతో ప్రజలకు కాస్త దూరంగా ఉన్నా... మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ప్రచారంలో దుమ్మురేపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీ.. ఇంకా అభ్యర్థుల కసరత్తులోనే ఉన్నాయి. మరోవైపు కాంగ్రెస్ ఇప్పటికే గ్యారెంటీ స్కీమ్‌లు ప్రకటించింది. ఆ గ్యారెంటీ స్కీములపైనే ఆశలు పెట్టుకుంది. అయితే సీఎం కేసీఆర్.. దీనికి కూడా కౌంటర్ ఇవ్వబోతున్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములను మించిన పథకాలతో మేనిఫెస్టో తీసుకురాబోతున్నారు. ఈనెల 16న వరంగల్‌లో బహిరంగ సభ నిర్వహించి మేనిఫెస్టో విడుదల చేయబోతున్నట్టు కూడా తెలుస్తోంది. పాజిటివ్ ఓట్ బ్యాంక్‌నే నమ్ముకున్నారు సీఎం కేసీఆర్.

# చంద్రయాన్ ముగిసింది...గగన్ యాన్ మొదలైంది...

బెంగళూరు, అక్టోబరు 10, :భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో బృహత్తర ప్రయోగానికి సిద్ధమవుతోంది. చంద్రయాన్ 3, ఆదిత్య ఎల్ 1 ప్రయోగాల విజయవంతంతో ఇస్రో అంతరిక్ష ప్రయోగాలపై రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తోంది. ఇందులో భాగంగానే అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీని కోసం గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టులో క్రూ మాడ్యుల్ అత్యంత కీలకమని ఇస్రో ప్రకటించింది. నింగిలోకి వ్యోమగాములు వెళ్లి రావడానికి క్రూ మాడ్యుల్ అత్యంత కీలకం. ఈ మేరకు క్రూ మాడ్యూల్ పరీక్షకు ఇస్రో సిద్ధమవుతోంది. త్వరలోనే క్రూ మాడ్యాల్‌ను ఇస్రో పరీక్షించబోతోంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ- ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 మిషన్‌లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ లు ఇక మేల్కొంటాయన్న ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ విషయాన్ని ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ ఏఎస్ కిరణ్ కుమార్ తెలిపారు. ల్యాండర్, రోవర్ లు ఇంకా నిద్రాణస్థితి నుంచి బయటకు రావడం లేదని, సెప్టెంబర్ 22వ తేదీన చంద్రుడిపై సూర్యోదయం అయినప్పటికీ ల్యాండర్, రోవర్లు ఇంకా మేల్కొవడం లేదన్నారు. ఇస్రో వాటిని మేల్కొలిపేందుకు ప్రయత్నిస్తున్నా.. ఫలితం లేదన్నారు. భారత్ ప్రతిష్టాత్మకంగా పంపిన చంద్రయాన్-3 ప్రాజెక్టు ఇక ముగిసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. గగన్‌యాన్ మిషన్‌కు చెందిన టెస్ట్ వెహికల్ అబోర్ట్ మిషన్-1(టీవీ-డీ1) రూపుదిద్దుకుంది. టీవీ-డీ1 మాడ్యూల్‌ను లాంచింగ్ కాంప్లెక్స్‌కు చేర్చారు. టీవీ-డీ1మాడ్యూల్ నిర్మాణం తుది దశలో ఉన్నట్లు ఇస్రో తెలిపింది. ఈ మాడ్యూల్ 17 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత.. అబార్ట్ సీక్వెన్స్‌లో భాగంగా మళ్లీ భూమి మీదకు వస్తుంది. పారాచూట్ల సాయంతో అది దిగుతుంది. శ్రీహరికోట నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న సముద్ర ప్రాంతంలో ఆ మాడ్యూల్ ల్యాండ్ అవుతుంది. ఆ మాడ్యూల్‌కు చెందిన ఫొటోలను ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్టు చేసింది. క్రూ మాడ్యూల్ పీడనం ఉండదు. వాటిలోనే వ్యోమగాములు నింగిలోకి వెళ్తారు. అయితే ప్రస్తుతం టెస్టింగ్ కోసం ఆ మాడ్యూల్‌ను నింగిలోకి పంపి, మళ్లీ భూమిపై దించనున్నారు. ఈ పరీక్ష సమయంలో క్రూ మాడ్యాల్ బంగాళాఖాతంలో ల్యాండ్ అవుతుంది. సముద్రం నుంచి ఇండియన్ నేవీ ఆ మాడ్యూల్ మెషన్‌ను తీసుకురానున్నట్లు ఇస్రో ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం క్రూ మాడ్యాల్‌ను బెంగుళూరులోని ఇస్రో సెంటర్‌లో టెస్టింగ్ చేశారు. టెస్ట్ ఫ్లయిట్ సక్సెస్ అయిన తర్వాత గగన్‌యాన్ మిషన్ చేపట్టనున్నారు.ఒక వేళ మేల్కోవాల్సి ఉంటే ఇప్పటికే అది జరిగి ఉండేదన్నారు. ఇక విక్రమ్, ప్రజ్ఞాన్ నిద్రాణ స్థితి నుంచి బయటకు వచ్చే అవకాశం లేదని అన్నారు. చంద్రయాన్-3 నుంచి అనుకున్న ఫలితం ఇప్పటికే వచ్చిందని, ఏ దేశానికి సాధ్యం కాని రీతిలో దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 కాలుమోపిందని స్పేస్ కమిషన్ మెంబర్ అయిన ఏఎస్ కిరణ్ కుమార్ తెలిపారు. చంద్రుడి దక్షిణ ధ్రువం నుంచి ఎంతో విలువైన సమాచారం ఇస్రోకు అందిందన్నారు. ఆ సమాచారం కచ్చితంగా ఉపయోగ పడుతుందని చెప్పారు. తదుపరి చేపట్టే ప్రాజెక్టుల్లో విజ్ఞానపరంగా, ప్లానింగ్ పరంగా ఆ ప్రాంతానికి సంబంధించి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని కిరణ్ కుమార్ తెలిపారు.

# అష్టదిగ్భంధనంలో జహీరాబాద్...

మెదక్, అక్టోబరు 10,:కేంద్ర ఎన్నికల సంఘం ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ లలో రాష్ట్ర షెడ్యూల్ కూడా ఉంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అధికార వర్గాలను అలజడి మొదలైంది. దీంతో సరిహద్దు చెక్ పోస్టులను పటిష్టపరిచేందుకు పోలీసు, ఎక్సైజ్ తదితర శాఖల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టుల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రధానంగా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంతో పాటు మొగుడంపల్లి, జహీరాబాద్, న్యాల్కల్ మండలాలకు ఆనుకుని ఉన్న కర్ణాటక సరిహద్దు ఉంది. తెలంగాణ కర్ణాటక సరిహద్దుల్లో ఆరు ప్రధాన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. దీంతో జహీరాబాద్ నియోజకవర్గానికి అష్ట దిగ్బంధం చేసినట్లయింది. ఎన్నికలు ముగిసే వరకు సరిహద్దుల్లో పటిష్ట నిఘా నిరంతరం కొనసాగనుంది. లోగడ నిర్వహించిన సరిహద్దు సమావేశాలు ఎన్నికల వేళ సత్ఫలితాలను ఇవ్వనున్నట్లు డీఎస్పీ రఘు పేర్కొన్నారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సరిహద్దుల్లో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం నుంచి కర్ణాటక రాష్ట్రానికి వెళ్లే రహదారిలో కోహీర్ రహదారిలో మనియార్ పల్లి వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయగా మల్చల్మే రహదారిలో సిద్దాపూర్ వద్ద, జాతీయ రహదారి 65 పై మాడ్గి వద్ద, బీదర్ రోడ్డులో హుసెల్లి వద్ద, న్యాల్కల్ బీదర్ రోడ్డులో డప్పూర్ వద్ద , మొగుడంపల్లి దారిలో గౌసాబాద్ వద్ద ఏర్పాటు చేశారు. వీటితోపాటు చొరబట్లకు అవకాశం, నేరాలకు ఆస్కారం ఉన్న బూచినెల్లి , రాజోలా తదితర బార్డర్లలో ప్రాంతాల్లో కూడా నిఘా సమాచార కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.కర్ణాటక సరిహద్దు ప్రాంతం కలిగిన జహీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికలవేళ ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఆవిర్భవించాయి. జహీరాబాద్ నియోజకవర్గ కర్ణాటక సరిహద్దుకు అనుకొని ఉండడంవల్ల అక్కడి నుంచి ఇక్కడికి, అక్కడివారు ఎక్కడికి సులువుగా రాకపోకలు చేస్తుంటారు. ఈ సందర్భంలో అక్రమ మద్యం, డబ్బు, తదితరాలు రవాణా చేసేందుకు ఆస్కారం ఉంది. అదేవిధంగా ఎన్నికలను ప్రభావితం చేసే సంఘ విద్రోహ శక్తులు, అసాంఘిక శక్తులు, పాత నేరస్తుల రాకపోకలు ఓటర్లను ప్రభావితం చేసే ఇతర శక్తులు కూడా నియోజకవర్గంలోకి ప్రవేశించేందుకు ఆస్కారం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని రౌండ్ ది క్లాత్ గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఆయా చెక్ పోస్ట్ లో డివిజనల్ స్థాయి, జిల్లా, రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులు కూడా ఆయా చెక్ పోస్టుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని సమాచారం. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లతో ఎన్నికలు సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టేలా మార్గదర్శకాలు, అవసరమైన సూచనలు చేసినట్లు సమాచారం. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలతో పాటు విశ్వసనీయ సమాచారం, ఉన్నతాధికారులు, టోల్ ఫ్రీ ద్వారా సమాచారం వచ్చిన వాహనాలను కూడా నిరంతరం తనిఖీ చేసేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో రెండుసార్లు జిల్లా స్థాయి బార్డర్ క్రైమ్ మీటింగ్ లు నిర్వహించారు.

# దళిత బంధు. గృహలక్ష్మి పథకాలు ముందుకు సాగేనా?

## ఎన్నికల కోడ్ రావటంతో లబ్ధిదారుల్లో టెన్షన్

మధిర అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలో ఐదు మండలాల గ్రామ ప్రజలు దళిత బంధు గృహలక్ష్మి పథకాలు ముందుకు సాగేనా ఎన్నికల కోడ్ రావడంతో నియోజవర్గ లబ్ధిదారులో టెన్షన్ వాతావరణం కనిపించింది కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రానికి సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎన్ని కల నోటిఫికేషన్ తోపాటు ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వస్తుందని ప్రకటించింది. దీంతో దళిత బంధు, గృహలక్ష్మి లబ్ధిదారులు టెన్షన్ మొదలైంది. మధిర నియోజక వర్గంలోని బోనకల్లు మండలాన్ని ఇటీవల రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దళిత బంధు పైలట్ మండలంగా ఎంపిక చేశారు. ఈ మండలం లోని దళిత కుటుంబాలందరికీ దళిత బందు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిం ది. అంతే కాకుండా ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేసింది. జీవో జారీ కావడంతో జిల్లా కలెక్టర్ మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి సర్వే నిర్వహించారు. ఈ సర్వే ని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సైతం బోనకల్ మండలం కలకోట గ్రామంలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. అదేవిధంగా నియోజక వర్గంలో మరో పదకొండు వందల మందికి దళిత బంధు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేయగా, దీని కనుగుణంగా స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ వేరువేరుగా జాబితాలను సిద్ధం చేసి అధికారులకు పంపారు. అదేవిధంగా ప్రభుత్వం ఖాళీ స్థలం ఉన్న పేదలకు సొంతిల్లు నిర్మించేందుకు 3 లక్షల రూపాయలు ఇచ్చేందుకు లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హత పత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా బీసీ బంద్ లబ్ధిదారులను ఎంపిక చేసి చెక్కులు అందజేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో దళిత బంధు వస్తుందా? రాదా? అని దళితులు ఆందోళనలో ఉన్నారు. బోనకల్లు మండలంలో దాదాపు నాలుగు వేల కుటుంబాలకు దళిత బంధు రావాల్సి ఉంది. మధిర, ఎర్రుపాలెం, ముదిగొండ మండలాలలో 1100 మంది దళిత బందు రావాల్సి ఉంది. దీనితోపాటు నియోజకవర్గంలో ప్రతి మండలంలో గృహలక్ష్మి లబ్ధిదారులు ఎంపిక చేసి అర్హత పత్రాలను అందజేశారు. గృహలక్ష్మి లబ్ధిదారులు రేపో మాపో సొంత స్థలంలో ఇల్లు నిర్మించేందుకు శంకుస్థాపన కార్యక్రమం పెట్టుకునేందుకు సిద్ధం అయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు ప్రారంభమైనందున గృహలక్ష్మి, దళిత బంధు పథకాలకు కోడ్ వర్తిస్తుందా? లేదా? అనేది అధికారులు ప్రకటించాల్సి ఉంది.

## సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలి



ఎర్రుపాలెం అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి :మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఖమ్మం, స్థానిక ఎమ్మార్వో లకి రిప్రజెంటేషన్ ఇచ్చారు మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పంట పొలాలకు ఆధారమైన కట్టలేరు ప్రాజెక్ట్ లో నీరు లేనందు వలన 13 గ్రామాలలో ఎనిమిది వేలఎకరాలు మాగాన్ని మెట్ట భూములు ఎండిపోవుచున్నవి కావున సాగర్ జలాలు వెంటనే విడుదలచేయటంద్వారాకట్లేరు మరియు మండలంలోని అన్ని చెరువులకు నీటిని విడుదల చేయొచ్చునితద్వారా పంట పొలాలకు నష్టం జరగదని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

## రాజుపాలెం చెక్ పోస్టు ను సందర్శించిన పోలీస్అధికారులు

ఎర్రుపాలెం అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధిభారత ఎన్నికల సంఘం



తెలంగాణలో నిర్వహించే ఎన్నికలలో భాగంగా అమలులో ఉన్న ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు ఎర్రుపాలెం మండలం రాజుపాలెం వద్ద ఏర్పాటుచేసిన చెక్పోస్ట్ ను తనిఖీ చేసిన క్రైమ్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ టీ. రవి. ఆయన మాట్లాడుతూ మందు,ధనము అనుమానాస్ప స్థితిలో అనిపించినచో అట్టి వారిపై కేసు పెట్టి వాటిని సీజ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అశోక్, సిఐ వసంత్ కుమార్ ఎంఆర్ఓ ఉషా శారద ఎస్సై ఎం సురేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి: డి టి డి ఓ గంగరామ్



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 10, ప్రజాపాలన : ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిల్లా గిరిజనాభివృద్ధి శాఖాధికారి మడావి గంగారామ్ ,డాక్టర్ కేర్ హెూమియోపతి వైద్యుడు మల్లేష్, మంచిర్యాల ఆసుపత్రి మేనేజర్ రజిత, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయికుంట లో డాక్టర్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 120 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని హెూమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధుల కు చికిత్స ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టీ డీ ఓ చిరంజీవి, హెచ్ డబ్ల్యు ఓ లు మల్లారెడ్డి, నైతం లక్ష్మణ్, వెంకటరమణ , గీత, విజయ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకంతో గ్రామాలలో ప్రతిరోజు ఘర్షణ వాతావరణం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి దళిత బంధు పథకంతో గ్రామాలలో ప్రతిరోజు ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. నిరుపేదలను ఎంపిక చేయకపోవడంతో వారు ఎక్కడైనా కంప్లీట్ ఫిర్యాదు చేయగలరని తప్పుడు సమాచారం ఇచ్చి లబ్ధిదారులుగా పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులు వారి అనుచరులు పేదలను ప్రతిరోజు వేధిస్తున్నారు. పేదలు డబ్బులు ఇస్తామని ఎందుకు ఒప్పుకోలేదని ఎందుకు ఇవ్వాలని ఒప్పుకోలేదని గ్రామస్తులు పేదలను వేధిస్తున్నారు. నష్టపోయారని మీ పేరుపై వచ్చిన పది లక్షల రూపాయలను డబ్బున్న వాళ్ళు అనర్హులు తీసుకుంటున్నారని గ్రామస్తులు పేదలను నిందిస్తున్నారు. రెండు రోజుల క్రితం డబ్బు లంచం తీసుకుంటే పిడిఎఫ్ నమోదౌస్తుందని శాసనసభలు పైలెట్ రోహిత్ రెడ్డి పత్రిక ముకుటంగా ప్రచారం చేస్తున్న నియమ నిబంధనలను ఎందుకు ప్రచారం చేయడం లేదని ఎందుకు తెలపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇస్తుంటే టీవీలలో పత్రికలలో యాడ్స్ రూపంలో ప్రచారం జరిగింది కానీ 10 లక్షల రూపాయలు ప్లాంట్ గా ఇస్తున్న నియమ నిబంధనలు టీవీలో కానీ పత్రికలలో కానీ ఎందుకు రాలేదని ప్రజలు వాపోతున్నారు. ఇంతకీ పథకం వస్తుందా కేసీఆర్ ఓడిపోతే రాదు కదా అని ప్రజలు ఓట్ల కోసమే జుమ్మకు భారత రాష్ట్ర సమితి చేస్తోందని వారు వాపోతున్నారు. గతంలో ఇందిరమ్మ లబ్ధిదారులను అన్నరు ని ఎంపిక చేసి నిధులు ఇస్తే ఏమైంది ఎప్పుడు ఏమైతుంది అని ఏమీ కాదని అనర్హులు అందరూ ధైర్యంగా ఉ ండాలని లబ్ధిదారులకు 10 లక్షల రూపాయలు రావడం ఖాయం అని భారత రాష్ట్ర సమితి నాయకులు హామీ ఇస్తున్నారు. మంతటి గ్రామంలో ఇటీవల గ్రామసభలు ఇదే విషయం ప్రశ్నిస్తే ఎమ్మెల్యే పారిపోయారని ప్రజలు తెలిపారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి ఎమ్మెల్యే ఎలా తిరుగుతారని మనసులకు పరిశీలిస్తున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 10, ప్రజాపాలన : ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం మందమర్రి జెడ్ పి ఎస్ ఎస్ పూర్వ విద్యార్థిని, విద్యార్థుల ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకరిని మరొకరు ఆలింగనాలు చేసుకుంటూ యోగక్షేమాలూ తెలుసుకుంటూ పిల్లలు మనమల మనమరాళ్ల ముచ్చట్లు అడిగి తెలుసుకుంటూ కొద్ది సేపు హై స్కూల్ లో చదివిన రోజులకు వెళ్లిన విధముగా ఉందని గుర్తు చేసుకున్నారు. అన్ని మతాలకు చెందిన హిందూ, ముస్లిం, సిక్కు, ఈ సాయి అందరు ఇందులో కనిపించారు ఒక సిక్కు దోస్తు కు కష్టాల్లో ఉన్నాడని తెలుకుని ఒక రూ.50,000/- లు సహాయం అందచేశారు. ఒకరి పట్ల, మరొకరి పైన ప్రేమ, అభిమానం ఉట్టిపడింది. ఎస్ ఎస్ సి బ్యాచ్ 1979-1980 వ సంవత్సరం మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కన్వీనర్ లగిశెట్టి చంద్రమౌళి కో కన్వీనర్ శ్రీవాణి అంజలి ఎం. కవిత విజయవాడ ఎ.రాజయ్య ఎం.కాంతారావు పి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జానకీపురం గ్రామ కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షుడిగా చిలక శివ



బోనకల్, అక్టోబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి: రానున్న ఎన్నికలే లక్ష్యంగా నియోజకవర్గంలో బూత్ స్థాయి ఎన్నికల కమిటీలు ఏర్పాటు చేస్తుండగా సోమవారం మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో బూత్ కమిటీ అధ్యక్షుడు ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ సమావేశం గ్రామ అధ్యక్షుడు కర్లకుంట జయరాజు, సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, గోగుల కృష్ణ, వార్డ్ సభ్యులు చట్టు కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు చాంద్ పాషా ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు చిలక శివకు,సెక్రటరీ షేక్ బాజి,ఉపాధ్యక్షులు పందిరమేష్ కు సభ్యులూ అభినందనలు తెలియజేశారు. గ్రామ అధ్యక్షుడు కర్లకుంట జయరాజు మాట్లాడుతు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం నియోజకవర్గ అభ్యర్థి భట్టి విక్రమార్క విజయానికి గ్రామం నుంచి అత్యధిక మెజారిటీ సాధించి విజయంలో కీలకపాత్ర పోషించాలని గ్రామ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్,క్రీయశీలక కార్యకర్తలు పాల్గన్నారు.

## సమాజంలో భూత వైద్యం పై అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 10, ప్రజాపాలన : సమాజంలో భూత వైద్యం పై అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే అని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ రాజలింగు మోతే అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య అనుమానాలు పదేపదే గొడవలు జంతువులను చూసి భయపడటం ఎవరిని చూసిన నమ్మక పోవడం అతిగా మాట్లాడడం గొప్పలు చెప్పుకోవడం ఒంటరితనం విచిత్రమైన ఆలోచనలు నిద్రలేమితనం తో చేతబడి చేస్తున్నారని అపోహలతో ప్రజలు భయబ్రాతులకు గురై భూత వైద్యులను సంప్రదించడం సరైనది కాదని అన్నారు. మూఢనమ్మకాలు మూఢచారాలపై భూత వైద్యం లాంటి వాటిపై ప్రజల్లో ఉన్న అపోహలను ప్రభుత్వాలు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైట్ టు హెల్త్ ఫోరం పట్టణ అధ్యక్షులు పోతుల మురళీకృష్ణ, సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్లులో అదుపు తప్పి చెట్టును ఢీకొన్న లారీ..

**మానవత్వం చాటుకున్న తల్లాడ ఎస్సై సురేష్..**



తల్లాడ, అక్టోబర్ 10 (ప్రజాపాలన న్యూస్): ఓ లారీ అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటన మంగళవారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో చోటు చేసుకుంది. ఖమ్మం వైపు నుండి రాజమండ్రికి దానిమ్మ కాయల లోడుతో వెళుతున్న లారీ, తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న క్లీనర్ కు కాళ్లు విరిగి తీవ్ర రక్తస్రావం అయింది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ పోలీస్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ తన సిబ్బందితో హుటా హుటిన అక్కడకు చేరుకొని లారీ క్యాబిన్ లో ఇరుక్కున్న క్లీనర్ ను చాకచక్యంగా వ్యవహరించి బయటకు తీశారు. వెంటనే అతన్ని మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి వెంటనే ఘటన స్థలానికి చేరుకొని నిండు ప్రాణాన్ని కాపాడిన ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బందిని స్థానికులు అభినందనలు తెలిపారు.లి

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన 120 కుటుంబాలు

**దళితవాడలను దనికవాడలుగా చేస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు**

బోనకల్, అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి: మండలాన్ని దళితబంధు



పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేసిన సందర్భంగా దళితబంధావుడు సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం రాత్రి చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ అభ్యర్థి,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దళిత బంధు ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని, దళితవాడలను ధనికవాడలుగా మారుస్తున్న వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులను కనీసం పట్టించుకోలేదని అన్నారు.నేడు అదే కొందరు కాంగ్రెస్ నాయకులు దళిత బంధు పై దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలి అని ఆయన అన్నారు.అనంతరం చిరునోముల, చొప్పకట్లపాలెం,ముష్టికుంట్ల గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్న 120 కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో మధిర తాలూకా సర్వసభ్య సమావేశం

మధిర అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి మధిర తాలూకా యూనిట్




అధ్యక్ష,కార్యదర్శులు సుదర్శన్,మల్లారెడ్డి ల అధ్యక్షతన మధిర ఎంపిడిఓ కార్యాలయ మిటింగ్ హల్ లో మంగళవారం జరిగిన మధిర తాలూకా యూనిట్ సర్వసభ్య సమావేశం మరియు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీఓ యూనియన్ అధ్యక్శులు షేక్. అప్జల్ హసన్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో ఉద్యోగులను ఉద్దేశించి అప్జల్ హసన్ మాట్లాడుతూ ఉద్యోగులు డీఏ,హెచ్ ఆర్ఏ,ఐఆర్,పీఆర్ సి అమలుపై ఉద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారని చెప్పారు. భవిష్యత్ లో ఉద్యోగుల న్యాయమైన హక్కులైన పే స్కెల్ సీపీఎస్ రద్దు డీ ఏ ల సాధన కొరకు కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్ అన్న ,మారం జగదీశ్వర్ అన్న ల సహకారంతో కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈహెచ్ఎస్ తో పాటు పెండింగ్ డీఏ బకాయిలు వచ్చి ఉంటే,ప్రభుత్వం పట్ల ఉద్యోగులకు కొంత సానుకూలత ఉండేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యల పట్ల,యూనియన్ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. అలాగే ఉద్యోగుల సొంతింటి కల అయిన, ఇండ్ల స్థలాల ప్రక్రియ సభ్యత్వ నమోదు నేటితో పూర్తయినట్లు చెప్పారు. ఉద్యోగులకు ఇండ్లస్థలాలు వచ్చేందుకు కృషి చేస్తానని అప్జల్ హసన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళావిభాగం అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,రూరల్,కల్లూరు,వైరా యూనిట్ ల అధ్యక్షులు వెంకట్ రెడ్డి,సవర్జన్ పాల్,శివ స్వప్న ,మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, హాస్పిటల్ ఫోరమ్ ఫిరంగి శ్రీను ,డిగ్రీ కాలేజీ ఫోరమ్ గులాం ఆప్జల్ జిల్లా బాధ్యులు వై.శ్రీనివాసరావు,అఖిలా,మధిర తాలూకా యూనిట్ బాధ్యులు జ్యోత్స్న, లక్ష్మణ్ రావు ,పద్మావతి ,ఉష ,కొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూరు ఆంజనేయ స్వామి దేవాలయం అన్నదానం



మధిర రూరల్ అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆత్కూరు గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నాడు దాతలు గడ్డం రమేష్ జ్యోతి దంపతులు మరియు మైలవరపు జితేశ్వర్ మరియు అంకర్ రవిబాబు శిరీష దంపతులులిప్రతి మంగళవారం ఈ దేవాలయం వద్ద వెలగపూడి పూర్ణ డాల్ కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను దాతల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మంగళవారం నాడు అన్నదాన కార్యక్రమంలో నిర్వహించటం అన్నదాన కార్యక్రమం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆంజనేయ స్వామి వారి దీవెనలు అందరికీ ఉండాలి. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

## కోడ్ కూసింది.. ముసుకు పడింది..




తల్లాడ, అక్టోబర్ 10 (ప్రజా పాలన న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘం 5 రాష్ట్రాలకు ఎన్నికల కోడ్ ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో మాజీ నేతల విగ్రహాలకు ముసుగులు పడ్డాయి. తల్లాడ పట్టణంలో పాటు మండలంలోని గ్రామాల్లో ఉన్న ఫ్లెక్సీలతో పాటు నేతల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. మంగళవారం తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో అధికారుల ఆదేశాల మేరకు తల్లాడ గ్రామపంచాయతీ సిబ్బంది నేతల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వ పథకాలకు, రాజకీయ నాయకుల ప్రచారాలు ఉండకూడదని నిబంధనతో వాటిని తొలగించే చర్యలు తీసుకున్నారు.

## పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని మర్రి నిరంజన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ పైన ధ్వజమెత్తారు





ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 10 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూబీఆర్ఎస్ ,బీజేపీ లపై తీవ్ర స్థాయిలో విమర్శలు బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకలు అమలు చేయడం లేదు నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు 1985 -1989 ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉండగా ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ పార్టీ ఆయాయంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి భూములు ఇండ్లు ఇచ్చారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మూడెకరాల భూమి ఇస్తానని మాట పలికిన ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేని పరిస్థితి ఉందనిస్థానిక ఎమ్మెల్యే పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పేదలకు ఇల్లు ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారు,పేదలకు ఇండ్లు ఇచ్చాకే ఓట్లు అడగాలని అన్నారు,? మరోపక్క బీసీలకు తగు న్యాయం చేయలేదని బీసీ లోన్ కూడా పూర్తిగా విఫలం అయ్యారు అని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎన్ని దళిత బందు వచ్చాయి దళితుల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు దండుకునే విధంగా బిఆర్ఎస్ పార్టీ చూస్తుందని కొన్ని గ్రామాలలో దళిత బంధు అన్ని గ్రామాలలో అందివ్వాలని లేదంటే దళిత బందే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకే ప్రభుత్వం సంక్షేమ పథకలు ఇచ్చారుఅని ప్రభుత్వపైన మండిపడ్డారు ఐదేళ్ల కాలంలో ఏ పేదోడికి ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేయలేని అధికారం ఎక్కడిది ప్రజలు బిఆర్ఎస్ పార్టీ తిరస్కరిస్తున్నారని తొమ్మిదేళ్ల పాలనలో గంపడాశతో చూసిన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనిఆయన అన్నారు.కేంద్రం ఇచ్చే మధ్యాహ్నం పథకం కూడా సరిగా పెట్టడం లేదు, ఇంకా టిఫిన్ పథకం ఎవరికోసంఉన్న పథకలు అమలు చేస్తే చాలు,సాధారన్ క్యాంపు ఎత్తి వేయాలి.6 కాంగ్రెస్ సంక్షేమ పథకం, అధికారంలోకి రాగానే అమలు చేస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్లపల్లి వెంకటరెడ్డి, కోమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ఏదుల జంగారెడ్డి, రాంరెడ్డి, కమలాకర్ రెడ్డి, మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ చేసిన కౌన్సిలర్ శ్రీలత అనిల్ కుమార్



ఇబ్రహీంపట్నం సెప్టెంబరు తేదీ 10 ప్రజాపాలన ప్రతినిధి: బతుకమ్మ చీరల పంపిణీ కరాడి శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో ఉమార్ ఖాన్ గూడ సంఘీ నగర్ మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాడి శ్రీలత అనిల్ కుమార్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ మున్సిపాలిటీ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ సంబరాలను మహిళల ఆనందోత్సవాల్లో జరుపుకోవాలని గత ఏడాది లాగే ఈ సంవత్సరం మహిళలకు ప్రభుత్వం తరఫున చీరలను పంపిణీ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని ప్రజలందరూ చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా పెద్ద ఎత్తున సామరస్యంతో కన్నుల పండుగగా సుఖ సంతోషాలతో సామరస్యత వాతావరణం మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిల్ కలెక్టర్ శీలం నరేష్, ఆశా వర్కర్లు కవాడపు మాధవి మల్లారెడ్డి గారు, ఓనమాల భాగ్యమ్మ లక్ష్మారెడ్డి గారు, మున్సిపల్ టోనీ, యాదగిరి, గడ్డం జయమ్మ సత్తెమ్మ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మున్సిపాలిటీ లోకాంగ్రెస్,టీడీపీ మరియు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

మధిర అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బి ఆర్ఎస్ పార్టీ లో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



అంబారుపేటలో కాంగ్రెస్ టీడీపీ మరియు వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలోకి 30 కుటుంబాలు అంబర్పేట టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా చేరడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా కల్వకుంట్ల చంద్రశేఖర రావు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది, దానిలో భాగంగా నియోజకవర్గం 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో జరిగినటువంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగింది అని ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని దానిలో భాగంగా ఈరోజు అంబర్ పేట గ్రామంలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు అండగా ఉంటామని పార్టీలో చేరిన కొత్తవారు పాతవారు కలిసికట్టుగా పనిచేసే మధిర గడ్డపై గులాబీ జెండా ఎగిరే విధంగా అహంకృషల కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రావూరి శ్రీను కనుమూరు వెంకటేశ్వరావు అరిగి శ్రీనివాస్ శీలం వెంకటరెడ్డి బంధం శ్రీను చిత్తారి నాగేశ్వరావు వార్డ్ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో అన్ని నియోజకవర్గాలలో ఆలిండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ పోటీ చేస్తుంది : పార్టీ కోర్ కమిటీ హెడ్ వరప్రసాద్


హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): మహిళా సాధికారతే లక్ష్యంగా హీరా గ్రూప్ అధినేత నౌహీరా షేక్ స్థాపించిన పార్టీ ఆలిండియా మహిళా ఎంపవర్మెంట్ పార్టీ అని ఆ పార్టీ కోర్ కమిటీ హెడ్ వరప్రసాద్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017 లో నౌహీరా షేక్ స్థాపించిన పార్టీ




కర్ణాటకలో గత ఎన్నికలలో 224 నియోజకవర్గాలలో పోటీ చేసి అత్యధిక ఓట్ల శాతాన్ని సాధించిందని,మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలలో ఎక్కువ సంఖ్యలో సర్పంచ్ లను గెలుచుకుందని,అదే స్ఫూర్తి తో రానున్న తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో 119 నియోజకవర్గాలలో మహిళా ఎంపవర్మెంట్ పార్టీ పోటీ చేస్తుందని,తమ అధినేత్రిని ఎన్నో అవమానాలకు గురిచేసినా ఆకలినైనా భరిస్తాం అవమానాన్ని సహించం అన్న నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. రానున్న తెలంగాణ ఎన్నికలలో మహిళలకు, యువతకు, రైతులకు,నిరుద్యోగులకు పెద్ద పీఠ వేసి పార్టీ అభ్యర్థులుగా నిలబెడతామన్నారు.మహిళలకు 50 శాతం, తెలంగాణ ఉద్యమ కారులకు 20 శాతం,ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ మేధావులకు 20 శాతం, నిరుద్యోగులకు 20 శాతం సీట్లు కేటాయిస్తామన్నారు.తమ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతు భీమాను అరవై సంవత్సరాలకు పరిమితం చేయకుండా రైతు జీవిత కాలం వరకు వర్తింపజేస్తామన్నారు.ఉచిత విద్యుత్ ను రాష్ట్ర వ్యాప్తంగా అందరికి ఇస్తామన్నారు.తదుపరి సమావేశంలో తమ పూర్తి మేనిఫెస్టో ను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ మాస్క్, పార్టీ న్యాయ సలహాదారుడు ఆర్ మాధవ రావు,డాక్టర్ మీనాక్షి పద్మనాభం, తార,న్యాయవాదులు దీపా నాగ మంజరి,పూజ శారద తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న మధిర నియోజక వర్గం

## ఎన్నికల సమరం లోకి వెళ్లిన రాజకీయ పార్టీలు





మధిర రూరల్ అక్టోబర్ 10 ప్రజాపాలన ప్రతినిధిమధిర నియోజకవర్గం నేపథ్యంపోరాటాల గడ్డ, రాజకీయ చైతన్యం కలిగిన మధిర నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. మరో 50 రోజుల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో మధిర నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రజా పాలన ప్రతినిధి కథనాలు. మధిర నుండి ప్రాధనిత్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేతగా పనిచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర సైతం పూర్తి చేశారు. పాదయాత్ర అనంతరం తొలిసారిగా మధిరకు వచ్చిన భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజ్ మరోసారి అధికార పార్టీ నుండి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ హోదాలో నియోజకవర్గంలో ప్రతిరోజు ఎదో ఒక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని నిరంతరం ప్రజల్లో ఉంటున్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో నిర్వహిసన్తా ప్రజల వద్దకు చేరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులుగా నియామకమైన మధిర టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలపై ఎ ో ం ా ట ం చేసేందుకుసంసిద్ధమవుతున్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు నిరంతరం ప్రజా ఉద్యమాల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. 1952లో మధిర నియోజకవర్గం 84 గ్రామాలతో కలిసి ఏర్పడింది. మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత మధిర నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, వైరా తల్లాడ మండలాలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో మధిర నియోజకవర్గ నుండి వైరా తల్లాడ మండలాలు వేరు కాగా, కొత్తగా చింతకాని ముదిగొండ మండలాలు చేరాయి. కోట్లాది రూపాయలతో అభివృద్ధిమధిర పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. 36 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నారు. 5.70 కోట్ల రూపాయలతో ట్యాంకుబండ నిర్మాణ పనులు, 4.50 కోట్ల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవాలు చేశారు. మూడు కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోర్టు నూతన భవనాల నిర్మాణం కోసం 21 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 30 కోట్ల ం ా ఎా య ం ల ం మంజూరయ్యాయినియోజకవర్గంలో పరవళ్లు తొక్కుతున్న మూడు నదులునియోజకవర్గంలో మున్నేరు, వైరా నది, కట్టలేరు మూడు నదులు ప్రవహిస్తున్నాయి. మున్నేరుపై పండ్రేగిపల్లి ప్రాజెక్టు, వైరానదిపై జాలిముడి ప్రాజెక్టు కట్టలేరుపై కట్టలేరు ప్రాజెక్టులతెలంగాణ తిరుపతిగాజమలాపురంనియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచింది. అదేవిధంగా చిన్న కాశిగా మధిర మృత్యుంజయ స్వామి ఆలయానికి పేరు ఉందినియోజకవర్గంలో మొత్తం ఓటర్లుమధిర నియోజకవర్గంలోని ముదిగొండ, చింతకాని, బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం ఉన్నాయి. ఐదు మండలాల్లో మొత్తం 2,09,945 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో పురుషులు 1,02,2 41 మంది ఓటర్లు ఉండగా మహిళలు 1,07,698 ఉన్నారు. ఇతరులు ఆరుగురున్నారు. మధిరలో మాదిగ సామాజిక వర్గానికి అత్యధిక ఓట్లుమధిర నియోజకవర్గంలో దాదాపు నలభై వేల పైగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పోటీ చేయడంతో 25వేల ఓట్లు వచ్చాయి ఆ తర్వాత 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మందకృష్ణ మాదిగ పోటీ చేస్తే 22 వేలు ఓట్లు వచ్చాయి. భట్టి కమల్ రాజు మధ్య హోరాహోరీ పోరుపునర్విజన్లో 2009లొ మధిర నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయగా సిపిఐ టిడిపి మద్దతు సిపిఎం నుండి లింగాల కమల్ రాజ్ పోటీ చేశారు. అప్పుడు 1400 ఓట్లు తేడాతో కమల్ రాజు భట్టి చేతిలో ఓడిపోయారు. అప్పటివరకు సిపిఎం ఎమ్మెల్యేగా ఉన్న కట్టా వెంకట నరసయ్య సిపిఎం పార్టీకి రాజీనామా చేయటంతో ఎన్నికల్లో కమల్ రాజు ఓడిపోయారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లొ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి మల్లు భట్టి విక్రమార్క పోటీ చేయగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మరోసారి సిపిఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన కమల్ రాజు 12 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆఎన్నికల్లో మధిరలో ఫ్యాన్ గుర్తు ఉండటం వల్ల కమల్ రాజ్ కి ఓటమి తప్పలేదు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నరసింహులు పోటీ చేసి మూడో స్థానానికి వెళ్లారు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొమ్మెర రామ్మూర్తికి కేవలం 1200 ఓట్లు మాత్రమే వచ్చాయి. 2018లో ఎన్నికల్లో మూడోసారి తెలుగుదేశం మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిగా భట్టి విక్రమార్క బరిలోకి దిగారు. టిఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి కమల్ రాజ్ పోటీ చేయగా మూడువేల నాలుగువందల ఓట్ల తేడాతో మళ్ళీ ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో సిపిఎం బిఎల్ఎఫ్ అభ్యర్థిని రంగంలోకి దింపడంతో కమల్ రాజుకు ఓటమి తప్పలేదు. బిఎల్ఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కోటా రాంబాబుకి 22 వేలు ఓట్లు వచ్చాయి. రిజర్వేషన్ అయిన తర్వాత మూడుసార్లు మల్లు భట్టి విక్రమార్క కమల్ రాజు మధ్య పోరు హోరాహోరిగా కొనసాగింది. ఈసారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు భట్టి విక్రమార్క నాలుగోసారి బరిలోకి దిగబోతున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు కమల్ రాజుకే టికెట్ కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈసారి మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీదే విజయం అని ఆ పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నారు. బిఆర్ఎస్ పాలనలో మధిర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు, ఆ పార్టీ అమలు చేస్తున్న రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, సామాజిక పెన్షన్లు, గెలిపిస్తాయని ఆశతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు భట్టి విక్రమార్క నాలుగో సారి సునయనంగా విజయం సాధిస్తారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చలేదని, రుణమాఫీ చేయలేదని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వటం లేదని, దళిత బంధు ఇవ్వలేదని, ఇళ్ల స్థలాలు ఇవ్వటం లేదని దీనిపై ఆ పార్టీ పట్ల ప్రజల ఆగ్రహంగా ఉన్నారని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. అంతేకాకుండా అధికార పార్టీకి చెందిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్లో చేరటం కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందని, భట్టి విజయం నల్లేరు మీద నడికేనని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. మధిర నియోజకవర్గంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు వివరాలుమధిర నియోజకవర్గానికి తొలిసారిగా 1952 లో ఎన్నికలు జరగగా, ఒక ఉప ఎన్నికలతో పాటు 16 సార్లు మధిర నియోజకవర్గం ఎన్నికలు జరిగాయి. 1952లో కొండబోలు వెంకయ్య. పిడియఫ్1957 బొమ్మ కంటి సత్యనారాయణ. (కాంగ్రెస్)1962 లో దుగ్గినేని వెంకయ్య. (కాంగ్రెస్)1967లో దుగ్గినేని వెంకయ్య. (కాంగ్రెస్)1972లో దుగ్గినేని వెంకట్రావమ్మ (కాంగ్రెస్)1978లో బండారు ప్రసాదరావు (కాంగ్రెస్ ఐ). 1983 లో శీలం సిద్ధారెడ్డి (కాంగ్రెస్). 1985లో బోడెపుడి వెంకటేశ్వరరావు (సిపిఎం) 1989లో బోడెపుడి వెంకటేశ్వరరావు (సిపిఎం) 1994లో బోడెపుడి వెంకటేశ్వరరావు సిపిఎం1998లో కట్టా వెంకట నరసయ్య (సిపిఎం) 1999 కొండబాల కోటేశ్వరావు (టిడిపి) 2004 లో కట్టా వెంకట నరసయ్య (సిపిఎం)2009 లో మల్లు విక్రమార్క (కాంగ్రెస్)2014 లో మల్లు భట్టి విక్రమార్క (కాంగ్రెస్)2018 లో భట్టి విక్రమార్క (కాంగ్రెస్) ఇప్పుడు వరకు ప్రస్తుతం ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ఒకసారి ఎమ్మెల్సీ మరో మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తూ రాబోయే ఎన్నికల్లో అధికారపక్ష పార్టీ ప్రతిపక్ష హోదాలో ఎమ్మెల్యే బట్టి విక్రమార్క పోటీలతో అధికార పక్ష పార్టీ లింగాల కమల్ రాజు మధ్య పోటీ హోరాహోరీ పోటీ జరుగుతుందని నియోజవర్గ గట్టి పోటీ ఉంటుందని విశ్లేషణ జరుగుతుంది

## "సలార్" ఫైట్ లీక్..మేకర్స్ ఇంట్రెస్టింగ్ రిప్లై

ప్రస్తుతం పాన్ ఇండియా లెవెల్లో భారీ హైప్ ఉన్న బిగ్గెస్ట్ చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం ఆడియెన్స్ అంతా ఓ రేంజ్ లో ఎదురు చూస్తుండగా ఈ సినిమా విషయంలో సోషల్ మీడియాలో మాత్రం ఆ లీక్ ఈ లీక్ అంటూ ఫ్యాన్స్ లో ఏవొకటి వైరల్ అవుతూ ఉంటాయి. అయితే ఈ లీక్స్ కోసం మేకర్స్ చాలా పర్టిక్యులర్ గా ప్లాన్ చేస్తూ వచ్చారు. అయినప్పటికీ లేటెస్ట్ గా సలార్ నుంచి ఓ ఫైట్ సీన్ లీక్ అయ్యింది ఎవరికైనా కావాలి అంటే మెసేజ్ చెయ్యండి అని ఎప్పటిలానే ఓ పోస్ట్ లీక్ విషయంలో వైరల్ గా మారగా దీనికి సలార్ సోషల్ యూనిట్ రిప్లై ఇచ్చారు. తమకి కూడా ఆ లీక్ అయ్యిన ఫైట్ ని తమకి కూడా డి ఎం చెయ్యండి అంటూ ఇంట్రెస్టింగ్ రిప్లై ఇచ్చారు. దీనితో సలార్ నుంచి అయితే ఎలాంటి లీక్ రాలేదు అని దీనితో కన్ఫర్మ్ చేశారు. ఆ లీక్ ఏమో కానీ దీనితో వీరి రిప్లై మాత్రం మంచి వైరల్ గా మారింది.




## "ఆదికేశవ" నుంచి రెండో సాంగ్ కి డేట్ ఫిక్స్!




మెగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా యంగ్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఇంట్రెస్టింగ్ యాక్షన్ డ్రామా చిత్రం "ఆదికేశవ". మరి టీజర్ తో మంచి బజ్ ని అందుకున్న ఈ చిత్రం నెక్స్ట్ ఫస్ట్ సాంగ్ కి కూడా మంచి రెస్పాన్స్ ని అందుకుంది. అయితే ఈ చిత్రం అలా ఆలస్యం అవుతూ వస్తుండగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఇపుడు రెండో సాంగ్ పై అయితే లేటెస్ట్ అప్డేట్ ఇప్పుడు అందించారు. దీనితో అయితే ఈ సినిమా రెండో సాంగ్ "నా బుజ్జి బంగారం" ఈ అక్టోబర్ 11న రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ అయితే బ్యూటిఫుల్ మెలోడీగా ఇది ఉండబోతుంది అని అయితే కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ సినిమాకి అయితే జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నాడు. మరి ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి అయితే సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తుండగా నవంబర్ 10న సినిమా రిలీజ్ కాబోతుంది.

# మహేష్ సైలెంట్ గానే..



సూపర్ స్టార్ మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో ఒక బిగ్ బడ్జెట్ పాన్ వరల్డ్ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ఆ సినిమా ఆర్ఆర్ఆర్ కంటే హై రేంజ్ లో ఉంటుంది అని ఇదివరకే రచయిత విజయేంద్ర ప్రసాద్ కూడా తెలియజేశారు. దీంతో ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమాను అనౌన్స్ చేసి ఏడాదికి పైగానే అవుతుంది కానీ ఇప్పటివరకు మరొక అప్డేట్ అయితే ఇవ్వలేదు. మధ్య మధ్యలో చాలా రకాల పుకార్లు పుట్టుకొచ్చాయి. ముఖ్యంగా విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమా ఆఫ్రికన్ అడవుల్లో నేపథ్యంలో ఉంటుంది అని మహేష్ బాబు పవర్ ఫుల్ హీరోగా కూడా కనిపించబోతున్నాడు అని అన్నారు. ఇక అప్పటినుంచి అంచనాల స్థాయి ఆకాశాన్ని దాటేసింది. అయితే సినిమా అప్డేట్ మహేష్ పుట్టినరోజు లేదా రాజమౌళి బర్త్ డేకు అయినా ఉంటుందేమో అని అందరూ ఎదురు చూశారు. కానీ కనీసం చిన్నపాటి ఊహకు కూడా తావు ఇవ్వకుండా రాజమౌళి మహేష్ ముందుకు కొనసాగుతున్నారు. నేడు రాజమౌళి పుట్టినరోజు కావడంతో మహేష్ బాబు విషెస్ చెప్పాడు. కానీ అసలు వీరి కాంబినేషన్లో రాబోయే ప్రాజెక్టు గురించి ఏ మాత్రం ప్రస్తావించలేదు. హ్యాపీ బర్త్ డే రాజమౌళి సార్ మీ సినిమా మెరుపులు ఇంకా చాలా ఏళ్లు కొనసాగాలని అనుకుంటున్నాను అని తెలియజేశాడు. ఏదో నామ మాత్రంగా అసలు రాజమౌళితో సినిమా చేస్తున్న ఫీలింగ్ కూడా కలిగించకుండా మహేష్ బాబు చాలా సింపుల్ విషెస్ చెప్పి సోషల్ మీడియాలో సైడ్ అయిపోయాడు. దీంతో ఫ్యాన్స్ రాజమౌళి పుట్టినరోజున ఏదో ఒక హింట్ అయినా ఇవ్వాల్సింది అని అడుగుతున్నారు. ఎస్ఎస్ఎంబి 29 కి సంబంధించి ఇంకా స్క్రిప్ట్ కూడా సిద్ధం కాలేదని తెలుస్తోంది. అందుకే అప్పుడే ఆశలు పెంచకూడదు అని మహేష్ సైలెంట్ గా విషెస్ చెప్పేనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మహేష్ బాబు త్రివిక్రమ్ దర్శకత్వంలో గుంటూరు కారం అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతికి రానుంది. ఇక ఆ ప్రాజెక్టు తర్వాత సమ్మర్లో లేదా ఆ తర్వాత సీజన్లో రాజమౌళి ప్రాజెక్టును స్టార్ట్ చేసే అవకాశం ఉంది.

## గేమ్ ఛేంజర్ .. ఇదెక్కడి కన్ఫ్యూజన్ శంకరా..



కోలీవుడ్ టాప్ డైరెక్టర్ శంకర్... మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో ఆర్.ఆర్.ఆర్ విడుదలకు ముందే గేమ్ ఛేంజర్ మూవీ షూటింగ్‌ను మొదలు పెట్టారు. కానీ మధ్యలో శంకర్‌కు ఇండియన్ 2 షూటింగ్ కచ్చితంగా చేయాల్సిన పరిస్థితి రావడంతో ఏడాదిన్నరగా.. రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటూ వస్తున్నారు. అయితే ఈ మధ్యే ఇండియన్ 2 సినిమాకు సంబంధించిన విషయాలపై ఓ క్లారిటీ వచ్చినా.. గేమ్ ఛేంజర్ షూటింగ్, విడుదల తేదీపై స్పష్టత ఓ కొలిక్కి రాలేదు. వాస్తవానికి ఈ మధ్యే.. ఇండియన్ 2 షూటింగ్ పూర్తై రిలీజ్ డేట్ కన్ఫామ్ అయ్యాక.. ఇక గేమ్ ఛేంజర్‌కు కష్టాలు తప్పాయి అని అంతా అనుకున్నారు. ఇక శంకర్ ఫోకస్ మొత్తం గేమ్ ఛేంజర్‌పైనే ఉంటుందని ఆశించారు. అనుకున్నట్టే.. తాజాగా గేమ్ ఛేంజర్ లేటెస్ట్ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభమైనట్లు వార్తలు వచ్చాయి. ఒకేసారి గచ్చిబౌలి, వికారాబాద్‌లో రెండు చోట్ల సినిమా చిత్రీకరిస్తున్నారని తెలిసింది. దీంతో త్వరగా షూటింగ్ పూర్తవుతుందని అంతా భావించారు. కానీ ఇక్కడ ఓ సడెన్ ట్వీస్ట్ తెరపైకి వచ్చింది. అదేంటంటే.. తాజాగా ఇండియన్ 2కు సంబంధించి డబ్బింగ్ థియేటర్‌లో కమల్ హాసన్‌తో పాటు శంకర్ దర్శనమిచ్చారు. అంటే శంకర్.. అక్కడ ఉంటే.. మరి గచ్చిబౌలి, వికారాబాద్‌లో గేమ్ ఛేంజర్ షూటింగ్ చేసేదెవరు శంకర్ లేకుండానే రామ్‌చరణ్‌పై సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారా లేదంటే ఇండియన్ 2 నుంచి విడుదలైన డబ్బింగ్ థియేటర్ వీడియో పాతదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదేమైనప్పటికీ చరణ్ ఫ్యాన్స్ మాత్రం కాస్త బాధపడుతున్నారు. శంకర్ లేకుండానే చరణ్‌పై సన్నివేశాలను చిత్రీకరించడం, సినిమా ఔట్‌పుట్‌కు డ్యామేజ్ అవొచ్చని అభిప్రాయపడుతున్నారు. గతంలోనూ కొన్ని సీన్స్‌ను ఇలానే శంకర్ లేకుండా తెరకెక్కించారు. అసలే సినిమా ఆలస్యమవుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో తాజాగా శంకర్ లేకుండా షూట్ అవుతుందా అనే అనుమానాలు... ఫ్యాన్స్‌ను కాస్త హర్ట్ చేస్తున్నాయి. చూడాలి మరి ఈ సినిమా షూటింగ్ ఎప్పుడూ పూర్తవుతుందో, రిలీజ్ డేట్‌ను ఎప్పుడు కన్ఫామ్ చేసుకుంటుందో..

# టైగర్ 3.. కత్తిలాంటి లేడీ స్పై..




యష్ రాజ్ ఫిలిమ్స్ లో తెరకెక్కిన ఏక్ ది టైగర్, టైగర్ జిందా హై సినిమాలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో అందరికి తెలిసిందే. సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ లీడ్ రోల్ లో వచ్చిన ఈ రెండు సినిమాలు సూపర్ హిట్ టాక్ తెచ్చుకొని యష్ రాజ్ ఫిలిమ్స్ భారీ లాభాలు ఆర్జించిపెట్టాయి. యష్ రాజ్ ఈ సిరీస్ ని కొనసాగిస్తూ ఉంది. అందలో భాగంగా పార్ట్ 3 ప్రస్తుతం మనీష్ శర్మ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. యష్ రాజ్ ఫిలిమ్స్ కి ఈ స్పై కథలు భారీగా లాభాలు తీసుకొస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో షారుఖ్ ఖాన్ హీరోగా పఠాన్ మూవీ ప్రేక్షకుల ముందుకొచ్చి వెయ్యి కోట్లకి పైగా కలెక్షన్స్ ని కొల్లగొట్టింది. ఇప్పుడు టైగర్ 3 మూవీ రిలీజ్ కి రెడీ అవుతోంది. టైగర్ సిరీస్ లో మూడో భాగంగా ఈ చిత్రం సిద్ధం అవుతోంది. దీపావళికి ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజా మూవీ ప్రమోషన్స్ లో భాగంగా లేడీ స్పై కత్రికా కైఫ్ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో బ్లాక్ షూట్ లో రోప్ పట్టుకొని గన్ తో కాలుస్తున్నట్లు చూపించారు. ఈ క్యారెక్టర్ కూడా మూవీలో చాలా ఇంటెన్స్ గా ఉండబోతోందని పోస్టర్ తోనే క్లారిటీ ఇచ్చేశారు. ఇక సినిమా ట్రైలర్ ని అక్టోబర్ 13న తెలుగు, తమిళ్, హిందీ భాషలలో రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. టైగర్ సిరీస్ లో రాబోయే ఈ చిత్రం యష్ రాజ్ ఫిలిమ్స్ కి ఈ ఏడాది మరో వెయ్యి కోట్లు తీసుకొచ్చే ఛాన్స్ ఉందనే మాట బిటౌన్ సర్కిల్ లో వినిపిస్తోంది.



## డిజిటల్ ప్రీమియర్ కి రెడీ అయిన "మార్క్ ఆంటోనీ"




విశాల్ మరియు ఎస్. జే. సూర్య ప్రధాన పాత్రల్లో, డ్యూయల్ రోల్ చేసిన లేటెస్ట్ మూవీ మార్క్ ఆంటోనీ. అధిక్ రవిచంద్రన్ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ గా ఆడియెన్స్ ను అలరించడానికి రెడీ అయిపోయింది. అమెజాన్ ప్రైమ్ వీడియో డిజిటల్ హక్కులని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అక్టోబర్ 13, 2023 నుండి డిజిటల్ ప్రీమియర్ గా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ చిత్రంలో రీతూ వర్మ, సునీల్, సెల్వరాఘవన్, అభినయ, రెడిన్ కింగ్స్లీ, వై.జి.మహేంద్రన్ లు కీలక పాత్రల్లో నటించారు. ఎస్ వినోద్ కుమార్ నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989